

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com








హైదరాబాద్ | శుక్రవారం 2-7-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 273 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## డిజిటల్ ఇండియాతో టెక్నాలజీలో దూసుకెళ్తున్నాం : ప్రధాని మోదీ




న్యూఢిల్లీ, జులై 1:డిజిటల్ ఇండియా కార్యక్రమానికి ఆరేళ్ళు పూర్తి అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రధాని మోదీ వర్చువల్ సమావేశం నిర్వహించారు. డిజిటల్ ఇండియా కార్యక్రమంతో టెక్నాలజీ అనుకరణలో దేశంలో చాలా వేగంగా ముందుకు వెళ్లిందన్నారు. డిజిటల్ ఇండియాలో భాగంగా అనేక రాష్ట్రాలు పలు స్కీమ్‌లను నిర్వహిస్తున్నాయి. ఆ స్కీమ్‌ల లబ్ధిదారులతో ప్రధాని మాట్లాడారు. యూపీలోని దీక్షా స్కీమ్ లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ.. ఆవిష్కరణ కోసం ఆసక్తి ఉంటే.. టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకోవచ్చు అని తెలిపారు. 21వ శతాబ్ధపు భారత నినాదం డిజిటిల్ ఇండియా అని ఆయన అన్నారు.

కోవిడ్ వేళ డిజిటిల్ ఇండియా ఎంత సమర్థవంతంగా పనిచేసిందో చూశామన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు విఫలమైన వేళ.. మనం నేరుగా ఖాతాల్లోకి అమౌంట్‌ను బదిలీ చేశామన్నారు. ఆ అమౌంట్ సుమారు 7 లక్షల కోట్లు ఉంటుందన్నారు. డిజిటల్ ఇండియా మిషన్ ద్వారా మౌళిక సదుపాయాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టినట్లు ప్రధాని తెలిపారు. అనేక ప్రపంచదేశాలు కోవిన్ పోర్టల్ పట్ల ఆసక్తి కనబరిచినట్లు తెలిపారు. కోవిన్ ద్వారా వ్యాక్సినేషన్ డ్రైవ్ .. మన టెక్నాలజీ సామర్థ్యాన్ని నిరూపించిందన్నారు. ఆన్‌లైన్ విద్య, వైద్య కోసం డెవలప్ చేసిన ఫ్లాట్‌ఫామ్స్ కోట్లాది మంది భారతీయులకు ఉపయోగపడినట్లు ఆయన చెప్పారు. డిజిలాకర్ ద్వారా డిజిటిల్ ఇండియా సామర్థ్యం తెలుస్తుందన్నారు. స్కూల్, కాలేజీ డాక్యుమెంట్లు, ఆధార్, ప్యాన్, ఓటర్ కార్డులను డిజీలాకర్‌లో ఈజీగా దాచుకోవచ్చు అన్నారు. డిజిటల్ ఇండియా వల్లే వన్ నేషన్ వన్ రేషన్ కార్డు అమలు సాధ్యమైందన్నారు.

## జీఎస్టీకి నాలుగేళ్లు.. ట్యాక్స్ బేస్ రెట్టింపైందన్న నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, జులై 1:ఇండియాలో సుమారు మూడు దశాబ్దాల తర్వాత తీసుకొచ్చిన అతిపెద్ద ఆర్థిక సంస్కరణ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ). ఇది తొలిసారి అమలై నాలుగేళ్లవుతోంది. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. పన్నుల వ్యవస్థ స్థిరత్వానికి చేసిన ఈ ప్రయత్నంలో చాలా వరకూ సవాళ్లను అధిగమించినట్లు ఆమె చెప్పారు. జీఎస్టీ అమలు ప్రారంభమైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ ట్యాక్స్ బేస్ రెట్టింపైనట్లు తెలిపారు. అంతకుముందు 66.25 లక్షలుగా ఉన్న ట్యాక్స్ బేస్ ఇప్పుడు 1.28 కోట్లకు చేరినట్లు నిర్మల వెల్లడించారు.

తాజాగా వరుసగా ఎనిమిదో నెల కూడా జీఎస్టీ వసూళ్లు రూ.లక్ష కోట్లు దాటడం గమనార్హం. ఏప్రిల్‌లో అయితే అత్యధికంగా రూ.1.41 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. జీఎస్టీని అమలు చేయడంలో సహకరించిన దేశ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. ఈ కొత్త పన్ను విధానం వల్ల ఏకీకృత మార్కెట్, పన్ను మీద పన్ను విధానం తొలగింపు, వస్తుసేవల్లో పెరిగిన పోటీతత్వం వల్ల ఆర్థిక వృద్ధి వేగం పెరిగిందని ఆమె వెల్లడించారు.

## జులై 5 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ : మంత్రి కేటీఆర్




రాజన్న సిరిసిల్ల, జులై 1: (నేటినిజం ప్రతినిధి): గంభీరావుపేట మండలం రాజపేటలో నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. 70 ఏండ్లలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను ఏడేండ్లలో చేసి చూపించామని తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ఆసరా పెన్షన్లు 10 రెట్లు పెంచామని పేర్కొన్నారు. 57 ఏండ్లు నిండిన వారికి త్వరలోనే పెన్షన్లు ఇస్తామన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే మానేరు నిండిందన్నారు. చెరువుల నిండా నీళ్లు ఉండటంతో మత్స్యకారులు సంతోషంగా ఉన్నారు. రాష్ట్రం వచ్చినంకనే చెరువులు బాగుపడ్డాయని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాకే రాష్ట్రంలో 24 గంటల కరెంట్ వచ్చిందన్నారు. ఎర్రటి ఎండల్లోనూ నర్మాల చెరువు మత్తడి దుంకిందని గుర్తు చేశారు. త్వరలోనే రెండో విడత గొర్రెల పెంపకం చేపడుతామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ ఏర్పాటు చేశామన్నారు. రైతుబంధు స్ఫూర్తితో కేంద్రం పీఎం కిసాన్ అమలు చేస్తోందన్నారు. ఊరంతా మొక్కలు నాటి పెంచాలి. కరోనా సమయంలో ఆక్సిజన్ విలువ అందరికీ తెలిసింది. ప్రతి ఇంట్లో ఉన్న ఒక్కొక్కరు కనీసం ఒక మొక్క నాటి పెంచాలని సూచించారు. రాజుపేటలో మహిళా సంఘం భవనం నిర్మిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## యూరోప్‌లో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు : డబ్ల్యూహెచ్‌వో

జెనీవా, జులై 1:: యూరోప్ దేశాల్లో కరోనా వైరస్ పాజిటివ్ కేసుల సంఖ్య మళ్లీ పెరుగుతున్నది. దాదాపు పది వారాల తర్వాత మళ్లీ కేసుల సంఖ్య పెరిగినట్లు ఇవాళ ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. నిజానికి ఇంకా అనేక యూరోప్ దేశాల్లో ట్రావెల్ ఆంక్షలు అమలులో ఉన్నాయి. వైరస్‌ను నియంత్రించాలన్న ఉద్దేశంతో పలు దేశాలు ఆంక్షలను పాటిస్తున్నాయి. వ్యాక్సిన్ వేసుకుని ఈయూ డిజిటల్ సర్టిఫికేట్ ఉన్న వాళ్లు మాత్రమే యూరోప్ దేశాల్లో పర్యటించాలన్న నిబంధనను అమలులోకి తెచ్చారు.

యూరోప్ దేశాల్లో డెల్టా వేరియంట్ విజృంభిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మళ్లీ తాజాగా కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు భావిస్తున్నారు. బ్రిటన్ నుంచి ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, పోర్చుగల్, స్పెయిన్ దేశాలకు వెళు్న్న వారికి కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. క్వారెంటైన్ కూడా విధిస్తున్నారు. బ్రిటన్‌లో డెల్టా వేరియంట్ వల్ల లాక్‌డౌన్ ఆంక్షలను మరో నాలుగు వారాల పాటు పొడిగించారు.

మరోవైపు రష్యాలో కరోనా వల్ల మరణాల సంఖ్య పెరుగుతోంది. వరుసగా మూడవ రోజు రికార్డు స్థాయిలో మరణాలు నమోదు అయినట్లు రష్యా ప్రభుత్వం వెల్లడించింది.

## డెల్టా వేరియంట్ మరింత విజృంభిస్తుంది: డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 1:కరోనా డెల్టా వేరియంట్ కాబోయే రోజుల్లో మరింత విజృంభిస్తుందని చిఊూ హెచ్చరించింది. ప్రస్తుతం ఆ వేరియంట్ 96 దేశాలకు విస్తరించిందని ఆందోళన వ్యక్తం చేసింది. వారాంతపు నివేదికను విడుదల చేసిన డబ్ల్యూహెచ్ వో.. జూన్ 29 నాటికి 96 దేశాల్లో డెల్టా వేరియంట్ కనిపించిందని పేర్కొంది. అయితే, చాలా దేశాల్లో జన్యుక్రమ విశ్లేషణ సామర్థ్యాలు తక్కువగా ఉండడంతో డెల్టాను గుర్తించడం కష్టమవుతోందని, ఇంకా చాలా దేశాల్లో అత్యంత వేగంగా వ్యాపించే డెల్టా వేరియంట్ కేసులు ఉండి ఉంటాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే డెల్టా వేరియంట్ ఉన్న దేశాల్లో కేసులు పెరుగుతున్నాయని, చాలా మంది ఆసుపత్రుల పాలవుతున్నారని చెప్పింది. రాబోయే రోజుల్లో ఇతర వేరియంట్లను డెల్టా అధిగమించేస్తుందని పేర్కొంది.

డెల్టా సహా ఇతర రకాల కరోనాలను ఎదుర్కొనేందుకు ఇప్పటిదాకా ఏర్పరచుకున్న వనరులు సమర్థంగా పనిచేస్తాయని తెలిపింది. వేరియంట్ల వ్యాప్తి పెరిగేకొద్దీ కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ప్రపంచ దేశాలకు సూచించింది. ఇప్పటికీ చాలా దేశాల్లో టీకా కార్యక్రమం చాలా నిదానంగా సాగుతోందని, ఇలాంటి సందర్భంలో వేరియంట్ల ముప్పు చాలా ఎక్కువగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది. వీలైనంత వేగంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని డబ్ల్యూహెచ్ వో సూచించింది.

## ఏడో విడత హరితహారం.. ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యం



హైదరాబాద్ , జులై 1:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏడోవిడత హరితహారం కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని పెద్ద అంబర్?పేట్? కలాన్? వద్ద మంత్రి కేటీఆర్ మొక్కను నాటి హరితహారాన్ని ప్రారంభించారు. అనంతరం కలాన్‌లో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్కును మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్? రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.

ఆకుపచ్చ తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం మళ్లీ ప్రారంభమైందని తెలిపారు. ఏడో విడత హరితహారంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈసారి దాదాపు 20 కోట్ల మొక్కలు నాటనున్నట్లు కేటీఆర్? వెల్లడించారు. దానికి అనుగుణంగా అందరూ మొక్కలు నాటాలని సూచించారు. రహదారుల వెంట బహుళ దశల్లో వనాలను అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి కేటీఆర్ వివరించారు.

## ప్రధాని మోదీకి మామిడి పండ్లు పంపిన మమత

కోల్‌కతా, జులై 1: పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక మామిడి పండ్లను బహుమతిగా పంపారు. 2011లో తొలిసారి సీఎం అయిన నాటి నుంచి ఈ సంప్రదాయాన్ని ఆమె కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా గత వారం హిమసాగర్, మాల్దా, లక్ష్మణ్‌భోగ్ వంటి ప్రత్యేక రకాల మామిడి పండ్లను మోదీకి పంపారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఆ తర్వాత ప్రధాని మోదీతోపాటు కేంద్ర ప్రభుత్వం, సీఎం మమతా బెనర్జీ మధ్య వైరం, మాటల యుద్ధం కొనసాగుతున్నది. అయినప్పటికీ సహృదయ భావంతో మోదీకి మమత మాడిమి పండ్లు పంపారు. ప్రధాని మోదీతోపాటు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తదితర నేతలకు మామిడి పండ్లను బహుమతిగా పంపారు. ఇది బెంగాలీ సంస్కృతి అని గతంలో మోదీకి మమత కౌంటర్ ఇచ్చారు.

## హైదరాబాద్‌లో ఏపీ ప్రజలు ఇబ్బంది పడ్డారా?




హైదరాబాద్ , జులై 1:తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదంపై మాటల యుద్ధం కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులకే తాము వ్యతిరేకం అని, ఏపీ ప్రజలకు కాదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాలకు మంచి జరగాలంటే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. అనుమతులు తెచ్చుకున్న తర్వాత ప్రాజెక్టు కట్టి నీళ్లు తీసుకుపోవాలన్నారు. కృష్ణా జలాలపై వివాదాలను ఏపీ ఆపాలని హితవు చెప్పారు. ఏపీ మంత్రుల వ్యాఖ్యలు విచారకరమన్నారు. అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం అక్రమంగా ప్రాజెక్టులను నిర్మిస్తుందని ధ్వజమెత్తారు.

పాలమూరు జిల్లాను ఎడారిని చేసేందుకు ఏపీ సీఎం ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్‌ను కాదని పెన్నా నదికి నీటిని తరలించడం మంచిది కాదన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తిని ఆపమని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ఇరిగేషన్ ప్రాజెక్టు కాదు.. ఈ విషయం కృష్ణా బోర్డుకు తెలియదా? అని ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం జరిగితే సీఎం కేసీఆర్ సహించరని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలని సీఎం కేసీఆర్ కోరుకుంటున్నారు తెలిపారు.

తెలంగాణలో సీమాంధ్ర ప్రజలు ఉన్నారని, ఏపీ సీఎం జగన్, మంత్రులు మాట్లాడటం బాధాకరమన్నారు. తెలంగాణలో ఉన్న ఆంధ్రా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడటం లేదన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆంధ్రా ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. తెలంగాణలో వ్యాపారాలు అడ్డుకుంటున్నారని తెలంగాణలోని ఏపీ ప్రజలు ఏనాడైనా చెప్పారా? అని ప్రశ్నించారు. వారి ఆస్తులు, ఉద్యోగాలు, పరిశ్రమలకు తాము ఏమైనా ఇబ్బందులు పెట్టామా? అని నిలదీశారు. ఈ ఏడేళ్లలో హైదరాబాద్ లో ఉంటున్న ఏపీ ప్రజలు ఇబ్బంది పడ్డారా? అని నిలదీశారు. తెలంగాణలోని కాలనీలు, పార్కులకు పెట్టిన ఆంధ్రా వారి పేర్లను తామేమైనా తొలగించామా? అని అడిగారు. వేలాది మంది మరణాలకు నాటి ఆంధ్ర నాయకులే కారణమన్నారు.

## వ్యాక్సినేషన్‌పై నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు : కేంద్ర మంత్రి హర్షవర్ధన్

న్యూఢిల్లీ, జులై 1:దేశంలో విస్తృత స్థాయిలో జరుగుతున్న వ్యాక్సినేషన్ డ్రైవ్ గురించి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ ఇవాళ తన ట్విట్టర్‌లో స్పందించారు. అనేక మంది నేతలు వ్యాక్సినేషన్‌పై నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. వ్యాక్సినేషన్ గురించి వాస్తవాలు తెలుసుకోవాలని ఆయన కోరారు. 75 శాతం వ్యాక్సిన్లను కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం ద్వారానే వ్యాక్సినేషన్ ప్రక్రియలో వేగం పెరిగిందని మంత్రి తెలిపారు. జూన్ నెలలో 11.50 కోట్ల మందికి టీకాలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. జూలైలో ఇవ్వబోయే కోటా గురించి అన్ని రాష్ట్రాలకు ఇప్పటికే సమాచారం చేరవేశామన్నారు. జూలైలో 12 కోట్ల కోవిడ్ టీకాలు అందుబాటులో ఉంటాయన్నారు.

ప్రైవేటు హాస్పిటళ్లకు కూడా అధిక సంఖ్యలో టీకాలు కేటాయించనున్నట్లు మంత్రి తన ట్వీట్‌లో చెప్పారు. రాష్ట్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే.. ఆయా ప్రభుత్వాలు తమ వ్యాక్సినేషన్ ప్లానింగ్‌ను మరింత పటిష్టపరుచాలన్నారు. ఇంటర్ స్టేట్ ప్లానింగ్, లాజిస్టిక్స్ లాంటి అంశాలను రాష్ట్రాల పరిధిలో ఉంటాయన్నారు. కరోనా మహమ్మారి వేళ నేతలు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని, వాళ్లు ఆ ఆరోపణలు మానుకోవాలన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా కామెంట్లు చేయడం దురదృష్టకరమని మంత్రి హర్షవర్ధన్ అన్నారు. ఒకవేళ వ్యాక్సినేషన్ గురించి తెలియకపోతే, వాళ్లు పరిపాలనపై ఫోకస్ చేయాలన్నారు. ఆందోళన సృష్టించడం కన్నా ప్రణాళికలు వేయడంపై సమయం కేటాయించాలన్నారు

## చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కం॥ చెరబడ్డ మానవత్వము,
చెరచుంబడినట్టి ప్రజల స్వేచ్ఛయు - విడుదౌ
"చెరబండ రాజు"మనమును
మరిగించగ కవిత దూకె మంటల వోలెన్ !!

( జులై 2 చెరబండరాజు పుణ్యతిథి...)



-రాధశ్రీ

సెల్: 9494481210

నేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం

## ఏపీలో కొత్తగా 3,841 కరోనా పాజిటివ్ కేసులు

అమరావతి, జులై 1:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో కొత్తగా 3,841 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కొవిడ్-19తో 38 మంది చనిపోయారు. కాగా 3,963 మంది కొవిడ్ నుంచి పూర్తిగా కోలుకున్నారు. తాజా పాజిటివ్ కేసులతో ఏపీలో కరోనా కేసుల సంఖ్య 18,93,354కు చేరింది. వీటిలో యాక్టివ్ కేసుల సంఖ్య 38,178గా ఉంది.జిల్లాల వారీగా నమోదైన కొవిడ్ మరణాల వివరాలిలా ఉన్నాయి. కృష్ణలో ఎనిమిది మంది, చిత్తూరు, తూర్పుగోదావరి, గుంటూరులో ఐదుగురు చొప్పున, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరిలో ముగ్గురు చొప్పున, అనంతపూరం, వైఎస్ఆర్ కడప, విజయనగరంలో ఇద్దరు చొప్పున, కర్నూల్, నెల్లూరు, విశాఖపట్నంలో ఒక్కరు చొప్పున మరణించారు.

## డ్రోన్లు ఈజీగా లభించడం రక్షణ కేంద్రాలకు సవాల్: ఆర్మీ చీఫ్

న్యూఢిల్లీ, జులై 1:డ్రోన్లు ఈజీగా లభించడం రక్షణ కేంద్రాలకు సవాల్ అని ఆర్మీ చీఫ్ జనరల్ నరవాణే అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిందని, సైనిక కేంద్రాల సంరక్షణ పరిస్థితిని ఇది మరింత జఠిలం చేసిందని తెలిపారు. జమ్ము ఎయిర్‌బేస్‌పై ఆదివారం డ్రోన్ల దాడి జరిగిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ వ్యవస్థల రక్షణాత్మక వినియోగంపై సైన్యం దృష్టిసారించిందని చెప్పారు. జమ్ముకశ్మీర్‌లోకి ఉగ్రవాదుల అక్రమ చొరబాట్లను అడ్డుకోవడంతోపాటు ఉగ్రవాదుల నిర్మూలనపై ఆర్మీకి గట్టి పట్టు ఉన్నదన్నారు. ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరత కోసం దీనిని కొనసాగిస్తామని తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో శాంతి, అభివృద్ధి ప్రక్రియకు ఆటంకం కలిగించేందుకు కొన్ని శక్తులు నిరంతరం ప్రయత్నిస్తున్నాయని ఆర్మీ చీఫ్ అన్నారు. అయితే ఉగ్రవాదుల చొరబాట్లు, ఉగ్రవాద చర్యలు గతం కంటే చాలా తగ్గాయన్నారు.

## నాగార్జున సాగర్ వద్ద హై టెన్షన్

హైదరాబాద్ , జులై 1:ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రల మధ్య జలవివాదం ముదురుతోంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. సాగర్ జలవిద్యుత్ కేంద్రంలో పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తి చేస్తున్న తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిని ఆపాలంటూ ఏపీ అధికారులు గురువారం మెమొరాండం ఇవ్వడానికి వచ్చారు. అయితే, తెలంగాణ పోలీసులు ఏపీ అధికారులను సాగర్ బ్రిడ్జిపైనే అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో సాగర్ రైట్ కెనాల్ ఎస్ఈ గంగరాజు ఆధ్వర్యంలోని ఏపీ అధికారుల బృందం ఇచ్చిన మెమొరాండంను తెలంగాణ జెన్‌కో అధికారులు తిరస్కరించారు. ఫ్యాక్స్‌లో లేఖ పంపాలంటూ ఏపీ అధికారులతో పేర్కొన్నారు. దీంతో వారు అక్కడినుంచి వెనుదిరిగారు. ఈ సందర్భంగా ఎస్ఈ పురషోత్తం గంగరాజు మాట్లాడుతూ.. విద్యుత్ ఉత్పత్తి కోసం సాగర్ మెయిన్ కెనాల్ ద్వారా.. తెలంగాణ అధికారులు నీటిని కిందికి వదులుతున్నారని తెలిపారు. సాగర్ నుంచి వెళ్లిన నీరు పులిచింతల వద్ద వదిలేయడంతో.. నీరంతా వృథగా సముద్రంలో కలుస్తుందన్నారు. మనం ఇంకా వ్యవసాయ సీజన్ మొదట్లోనే ఉన్నామని, రైట్ కెనాల్ కింద 11 లక్షల 15 వేల ఎకరాల సాగు చేస్తున్నారని తెలిపారు. వచ్చిన నీటిని వచ్చినట్టే వదిలేయడంతో రైతుల ఆశను ఒమ్ము చేస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ ఉత్పత్తి ఆపాలని తెలంగాణ అధికారులకు మెమోరాండం ఇచ్చేందుకు వెళ్తే.. తెలంగాణ పోలీసులు ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు చెప్పారు.

# ఆరోగ్య పరిశోధన రంగంలో భారతదేశానికి, మయన్మార్ కు మధ్య ఎమ్ఒయు కు ఆమోదం

న్యూఢిల్లీ, జులై 1:భారతదేశాని కి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసర్చ్ (ఐసిఎమ్ఆర్), మయన్మార్ కు చెందిన ఆరోగ్యం, క్రీడల మంత్రిత్వ శాఖ, వైద్య పరిశోధన విభాగం (డిఎమ్ఆర్) లు న్యూ ఢిల్లీ లో 2020 ఫిబ్రవరి లో సంతకాలు చేసిన ఒక అవగాహన పూర్వక ఒప్పంద పత్రం (ఎమ్ఒయు) తాలూకు వివరాల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దృష్టి కి తీసుకు రావడమైంది.

పరస్పరం పరిశోధన కు ఉద్దేశించిన అంశాల లో ఆరోగ్య పరిశోధన తాలూకు బంధాన్ని పటిష్ట పరచాలన్నది ఈ ఎమ్ఒయు ఉద్దేశ్యం గా ఉంది. దీని తాలూకు ప్రధాన ఉద్దేశ్యాలు ఏవేవంటే:

వర్క్ శాప్ లు/ సమావేశాలు, పరిశోధన సంబంధిత ప్రాజెక్టుల కు నిధుల ను సమకూర్చే అంశం అప్పటికి అందుబాటు లో ఉన్న నిధుల ను బట్టి ఎప్పటికి అప్పుడు నిర్ణయించడం జరుగుతుంది. ప్రతి ఒక్క సంస్థ నుంచి ప్రతినిధుల ను తీసుకొని రెండు పక్షాలు ఒక సంయుక్త కార్యాచరణ సమూహాన్ని (జెడబ్ల్యుజి) ఏర్పాటు చేయవలసి ఉంటుంది. జెడబ్ల్యుజి సమావేశాలను ఒకసారి భారతదేశం లోను, మరొకసారి మయన్మార్ లోను నిర్వహించవలసి ఉంటుంది. వీజ ప్రవేశం, బస, ఆరోగ్య బీమా, జెడబ్ల్యుజి సభ్యుల స్థానిక రవాణా సహా ప్రయాణానికి సంబంధించినటువంటి వ్యయాల ను వారి ని పంపించే దేశం భరించవలసి ఉ ంటుంది. కాగా, జెడబ్ల్యుజి సమావేశాల కు అయ్యే నిర్వహణ వ్యయాల ను ఆతిథేయి దేశం తానే భరించాలి.

# ఏపీకి కాబోయే మహిళా ముఖ్యమంత్రి ఎవరు?: వంగలపూడి అనిత



అమరావతి, జులై 1:ఏపీకి త్వరలోనే ఓ మహిళ సీఎం కాబోతున్న విషయం సీఎం జగన్ మాటల ద్వారా తెలుస్తోందని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. ఇంతకీ ఆ మహిళ ఎవరని ప్రశ్నించారు. తాడేపల్లిలో జగన్‌తోపాటు ఉంటూ తరచూ జగన్‌తో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్తున్న మహిళే సీఎం కాబోతున్నారా? లేక, హైదరాబాద్‌లో ఉంటున్న వారా? అని ప్రశ్నించారు.

అలాగే ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ యాప్‌పైనా ఆమె విమర్శలు చేశారు. కాపీ పేస్ట్ చేసి ఓ యప్‌ను తీసుకొచ్చి, దానికి దిశ అని పేరు పెట్టారని ఎద్దేవా చేశారు. ఫోర్త్ లయన్ యాప్ పేరు మార్చిన విషయం డీజీపీకి, ఉన్నతాధికారులకు తెలియకపోవడం దారుణమన్నారు. చంద్రబాబు చేస్తున్న సాధన దీక్ష నుంచి ప్రజల దృష్టి మరల్చుడానికే దిశ యాప్ పేరుతో జగన్ ఆర్భాటం చేశారని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల్లో సగం జగన్ నియమించిన వాలంటీర్లు చేసినవేనని ఆరోపించారు. రాష్ట్రంలో శిక్షణ పొందిన మహిళా పోలీసులు, హోం గార్డులు ఉండగా, మహిళా మిత్రలకు పోలీసు దుస్తులు ఇస్తామని చెప్పడం వల్ల ఉపయోగం ఏంటని నిలదీశారు. మహిళల కోసం తీసుకొచ్చిన దిశ యాప్ ప్రకటనల్లో మహిళా హోంమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫొటోలు లేకపోవడం శోచనీయమని అనిత అన్నారు.

# ల్యాబర్తిలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఆరూరి



వరంగల్ రూరల్, జులై 1:: నాలుగో విడత పల్లె ప్రగతిలో కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మొక్కలు నాటారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అంతకుముందు పర్వతగిరి మండల కేంద్రంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లెప్రగతిని విజయవంతం చేయాలన్నారు. పరిశుభ్రతను పాటించి ఆరోగ్య తెలంగాణకు అందరూ సహకరించాలన్నారు.

# ఆరోగ్యం ఇప్పుడెలా ఉంది?: వీహెచ్‌కు సోనియా పరామర్శ

న్యూఢిల్లీ, జులై 1:అనారోగ్యంతో కొద్ది రోజులుగా వీహెచ్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావుకు ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఫోన్ చేసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కిడ్నీలో ఇన్ఫెక్షన్‌తో పాటు ఇంతకు ముందు కరోనా వచ్చిందని.. ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడగానే ఉందని సోనియాకు వీహెచ్ చెప్పారు. ఆరోగ్యం కాపాడుకోవాలని, జాగ్రత్తగా ఉండాలని సోనియా సూచించారు.

# ఉగ్రవాదుల దుశ్చర్యలను తిప్పికొట్టగలిగే వ్యూహాత్మక పరిష్కారాల మీద దృష్టి కేంద్రీకరించండి

న్యూఢిల్లీ, జులై 1:భారతదేశ ప్రయోజనాలను, లక్ష్యాలను దెబ్బతీసేలా ఉగ్రవాదులు పన్నుతున్న కుట్రలను భగ్నం చేసేందుకు అవసరమైన సాంకేతికతను వృద్ధి చేయడంలో ఐఐటీల వంటి పరిశోధనా సంస్థలు కృషిచేయాలని ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు.

ఐఐటీ మద్రాసు ప్రాంగణంలో తొలిసారిగా త్రీడీ ప్రింటింగ్ సాంకేతికతతో రూపొందించిన నిర్మాణాన్ని ఉపరాష్ట్రపతి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవలికాలంలో ఉగ్రవాదులు డ్రోన్లతో దాడులకు కుట్రలు పన్నుతున్న ఘటనలను ప్రస్తావించారు. విశ్వమానవాళికి ఉగ్రవాదం ప్రధానమైన శత్రువుగా మారిందన్న ఆయన, మిలటరీ రాడార్లు కూడా పసిగట్టలేని పద్ధతులను వినియోగిస్తున్న ఉగ్రవాదులకు దీటైన సమాధానం ఇవ్వాలన్నారు. ఐఐటీతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న ఇతర పరిశోధన సంస్థలు సైతం ఈ దిశగా కృషిచేయాల్సిన తక్షణావసరం ఉందన్నారు.

ఐఐటీ మద్రాసు, త్వస్త మ్యానుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్ సంస్థ సంయుక్తంగా భారతదేశంలోనే తొలి త్రీడీ ప్రింటింగ్ సాంకేతికతతో నిర్మించిన ఇంటిని పరిశీలించిన ఉపరాష్ట్రపతి ఈ ప్రాజెక్టులో పాలుపంచుకున్న వారందరినీ అభినందించారు.

విద్యాలయాలు, పరిశ్రమలు పరస్పర సమన్వయంతో కృషిచేస్తే భారతదేశంలో మరిన్ని అద్భుతాలు సృష్టించవచ్చన్న ఉపరాష్ట్రపతి, ఈ దిశగా కృషిచేస్తే భారతదేశంలో సాంకేతికత వృద్ధి చెందడంతోపాటు పరిశ్రమల రంగం ఎదుర్కొంటున్న నిపుణులైన మానవవనరుల కొరత కూడా తీరుతుందని పేర్కొన్నారు. వాణిజ్యపరమైన లక్ష్యాలను భారతదేశం చేరుకోవడం కూడా చాలా సులభతరం అవుతుందని తెలిపారు.

సాంకేతికత సామాన్యుడికి కూడా అందుబాటులోకి వచ్చేలా విస్తృతమైన కృషి జరగాల్సిన అవసరం ఉందని ఆకాంక్షించిన ఉపరాష్ట్రపతి, 'సాంకేతికత అనేది ఓ నిరూపితమైన భావనగా (ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్) మాత్రమే ఉండకుండా.. సామాన్యుల జీవితాలను మరింత సరళీకృతం చేసేందుకు ఉపయోగపడినపుడే ఆ ప్రయోగానికి, ఆ సాంకేతికతకు సార్థకత చేకూరినట్లువుతుంది' అని తెలిపారు.

గృహనిర్మాణ రంగంలో త్రీడీ ప్రింటింగ్ సాంకేతికత సరికొత్త ఒరవడిని సృష్టిస్తుందన్న ఉపరాష్ట్రపతి, త్రీడీ ప్రింటింగ్, రొబోటిక్స్ వంటివి నాలుగో పారిశ్రామిక విప్లవం ప్రయోజనాలు సామాన్యుడికి అందేందుకు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. ఇలాంటి మరిన్ని ప్రయోగాలు, పరిశోధనలు జరగాలని.. వీటి ద్వారా భారతదేశంలో సొంతింటి కలకు నోచుకోని ఎంతో మందికి ఇళ్లను అందించే ప్రధానమంత్రి ఆవాస్ యోజన లాంటి పథకాలు మరింత వేగంగా అమలు కావడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.ఐఐటీ వంటి ఉన్నతవిద్యాసంస్థలు.. రానున్న సాంకేతిక విప్లవాలకు అనుగుణంగా పరిశోధనలు చేయడం ద్వారా సరికొత్త అవకాశాలకు అనుగుణంగా దేశాన్ని సిద్ధం చేసేందుకు చొరవతీసుకోవాలన్న ఉపరాష్ట్రపతి, తరగతి గదుల్లో విద్యతోపాటు ప్రయోగాత్మకమైన అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో రానున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనడంలో యువతను సన్నద్ధం చేసేందుకు వీలవుతుందన్నారు. అలాంటప్పుడే యువత ఉద్యోగాల కోసం ప్రయత్నించడంకంటే.. తామే పదిమందికి ఉపాధి కల్పించే స్థితికి చేరుకుంటారన్నారు.

జాతీయ ప్రయోజనాలను, ప్రాంతీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. సాంకేతిక అభివృద్ధి దిశగా దేశాన్ని ముందుకు నడిపించడంలో ఐఐటీల వంటి ఉన్నతవిద్యా సంస్థలు కృషిచేయాలని సూచించిన ఉపరాష్ట్రపతి, సమాజానికి అవసరమైన అంశాల్లో పరిశోధలను విస్తృతం చేయాలన్నారు. ఇలాంటి విషయాల్లో ప్రయోగాలకు ప్రోత్సాహకరంగా నిలుస్తున్న ఐఐటీ మద్రాసును ఆయన అభినందించారు. త్వస్త మ్యానుఫాక్చరింగ్ సొల్యూషన్ సంస్థను కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయం, తయారీ, రవాణా, నిర్మాణ రంగానికి అవసరమైన వివిధ సాంకేతికతలను వృద్ధి చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో తమిళనాడు రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్.రామచంద్రన్, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రామమూర్తి, వివిధ విభాగాల అధిపతులు, త్వస్త మ్యానుఫాక్చరింగ్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిశోధన రంగంలో భారతదేశానికి, మయన్మార్‌కు మధ్య ఎమ్ఒయుకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, జులై 1:భారతదేశాని కి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసర్చ్ (ఐసిఎమ్ఆర్), మయన్మార్ కు చెందిన ఆరోగ్యం, క్రీడల మంత్రిత్వ శాఖ, వైద్య పరిశోధన విభాగం (డిఎమ్ఆర్) లు న్యూ ఢిల్లీ లో 2020 ఫిబ్రవరి లో సంతకాలు చేసిన ఒక అవగాహన పూర్వక ఒప్పంద పత్రం (ఎమ్ఒయు) తాలూకు వివరాల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దృష్టి కి తీసుకు రావడమైంది.

వర్క్ శాప్ లు/ సమావేశాలు, పరిశోధన సంబంధిత ప్రాజెక్టుల కు నిధుల ను సమకూర్చే అంశం అప్పటికి అందుబాటు లో ఉన్న నిధుల ను బట్టి ఎప్పటికి అప్పుడు నిర్ణయించడం జరుగుతుంది. ప్రతి ఒక్క సంస్థ నుంచి ప్రతినిధుల ను తీసుకొని రెండు పక్షాలు ఒక సంయుక్త కార్యాచరణ సమూహాన్ని (జెడబ్ల్యుజి) ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

జెడబ్ల్యుజి సమావేశాలను ఒకసారి భారతదేశం లోను, మరొకసారి మయన్మార్ లోను నిర్వహించవలసి ఉంటుంది. వీజ ప్రవేశం, బస, ఆరోగ్య బీమా, జెడబ్ల్యుజి సభ్యుల స్థానిక రవాణా సహా ప్రయాణానికి సంబంధించినటువంటి వ్యయాల ను వారి ని పంపించే దేశం భరించవలసి ఉ ంటుంది. కాగా, జెడబ్ల్యుజి సమావేశాల కు అయ్యే నిర్వహణ వ్యయాల ను ఆతిథేయి దేశం తానే భరించాలి.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆత్మ నిర్భర్ భారత్ రోజ్ గార్ యోజన (ఎబిఆర్ వై) లో భాగం గా లబ్ధిదారుల నమోదు తాలూకు చివరి తేదీ ని తొమ్మిది నెలల పాటు అంటే 2021 జూన్ 30 నుంచి 2022 మార్చి 31 వరకు పొడిగించడానికి తన ఆమోదాన్ని తెలిపింది. ఈ పొడిగింపు ఫలితం గా, ఇదివరకు అంచనా వేసిన 58.5 లక్షల మంది కి బదులు 71.8 లక్షల మంది కి ఉపాధి అవకాశాలు లభించే వీలు ఉంది. 2021 జూన్ 18 నాటికి ఎబిఆర్ వై లో భాగం గా 902 కోట్ల రూపాయల మేరకు లబ్ధి ని 79,577 సంస్థ ల ద్వారా 21.42 లక్షల మంది లబ్ధిదారుల కు అందించడమైంది.

ప్రతిపాదించిన ప్రకారం 2022 మార్చి 31 వరకు పొడిగించిన రిజిస్ట్రేశన్ కాలం తాలూకు ఖర్చు ను కూడా కలుపుకొంటే, పథకం యొక్క అంచనా వ్యయం 22,098 కోట్ల రూపాయలు అవుతుంది.

వివిధ రంగాల లో/పరిశ్రమల లో యాజమాన్యాల పై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం, తద్వారా యాజమాన్యాలు మరింత మంది శ్రామికుల ను పని లోకి తీసుకొనేటట్టుగా ప్రోత్సహించడం కోసం ఈ పథకాన్ని ఉద్యోగ భవిష్య నిధి సంస్థ ( ఇపిఎఫ్ఒ) ద్వారా అమలు పరచడం జరుగుతోంది.

ఎబిఆర్ వై లో భాగం గా, ఇపిఎఫ్ఒ లో నమోదైన సంస్థ లు, నెల కు 15,000 రూపాయల లోపు వేతనం అందుకొంటున్న ఆ సంస్థ ల లోని కొత్త ఉద్యోగులు లబ్ధి ని పొందుతున్నారు. అయితే సంస్థ లు కొత్త ఉద్యోగుల ను పెట్టుకోవలసి ఉండడం గాని, లేదా 2020 మార్చి 1 నుంచి 2020 సెప్టెంబర్ 30 మధ్య కాలం లో ఉద్యోగులు వారి ఉపాధి ని కోల్పోయిన వారై ఉండడం గాని అనే షరతులు దీనికి వర్తిస్తాయి.

ఎబిఆర్ వై లో భాగం గా, భారత ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలానికి ఇటు ఉద్యోగుల మరియు యాజమాన్యాల వాటా ను (వేతనాల లో 24 శాతం) లేదా కేవలం ఉద్యోగుల వాటా (వేతనాల లో 12 శాతం) జమ చేస్తున్నది. ఇది ఇపిఎఫ్ఒ లో నమోదు అయిన సంస్థ ల సంఖ్య పైన ఆధారపడి ఉంటుంది. పథకానికి సంబంధించిన సమగ్ర మార్గదర్శకాల వివరాల ను కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో, ఇపిఎఫ్ఒ వెబ్ సైట్ లో చూడవచ్చును.

ఆత్మనిర్భర్ భారత్ పాకేజ్ 3.0 లో భాగం గా ఆర్థిక వ్యవస్థ కు ఉత్తేజాన్ని ఇవ్వడం కోసం, కోవిడ్ అనంతర దశ లో సంఘటిత రంగం లో ఉపాధి కల్పన ను పెంచడం కోసం ఎబిఆర్ వై ను ప్రకటించడం జరిగింది. ఈ పథకం దేశ ఆర్థిక వ్యవస్థ పైన కోవిడ్-19 మహమ్మారి ప్రభావాన్ని, తక్కువ వేతనాన్ని పొందే శ్రామికుల కు కష్టాల ను తగ్గిస్తుంది; అంతేకాక యాజమాన్యాలు వ్యాపార కార్యకలాపాల ను తిరిగి మొదలుపెట్టుకొనేందుకు, వ్యాపారాల ను విస్తరించుకొనేందుకు కూడా ప్రోత్సాహాన్ని అందిస్తుంది.

# మాతో పెట్టుకుంటే తలలు పగులుతయ్ : చైనా వార్నింగ్



బీజింగ్, జులై 1: డ్రాగన్ దేశంలో కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. విదేశీ శక్తులు తమను బెదిరించే ప్రయత్నం చేసినా లేక అనుచితంగా ప్రవర్తించినా.. వారి తలలు పగులుతాయని ఆయన వార్నింగ్ ఇచ్చారు. బెదిరింపులకు భయపడే రోజులు పోయాయన్నారు. తయిమిన్ స్క్వేర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. పవిత్ర సందేశాలు పనిచేయవన్నారు. అమెరికాను టార్గెట్ చేస్తున్న రీతిలో చైనా అధ్యక్షుడు కఠినంగా ప్రసంగించారు. చైనా పట్టుదలను ఎవరూ తక్కువగా అంచనా వేయరాదు అని, దేశ సార్వభౌమత్వాన్ని, జాతి సమగ్రతను కాపాడుకునేందుకు చైనా ప్రజలు వెనుకడుగు వేయరన్నారు. తైవాన్ ఏకీకరణ విషయంలో తమల్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు.

కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సంబరాల నేపథ్యంలో బీజింగ్ కళకళలాడింది. మిలిటరీ విమానాలతో ఫ్లై పాస్ట్ నిర్వహించారు. శతఘ్నులను పేలుస్తూ సెల్యూట్ నిర్వహించారు. దేశభక్తి గీతాలను ఆలపించారు. తయిమిన్ స్క్వేర్‌లో జరిగిన వేడుకలకు భారీ సంఖ్యలో జనం హాజరయ్యారు. మాస్కులు లేకుండానే జనం కనిపించారు. దాదాపు గంట సేపు జీ జిన్‌పింగ్ ప్రసంగించారు. దేశాన్ని ఆధునీకరించడంలో తమ పార్టీ సాధించిన ఘనతను ఆయన వెల్లడించారు. దేశాభివృద్ధిలో పార్టీ కీలకంగా నిలిచిందన్నారు.

కేవలం సోషలిజం మాత్రమే చైనాను రక్షిస్తుందని, సోషలిజం మాత్రమే చైనాను అభివృద్ధిపథంలో నడిపిస్తుందని ఆయన అన్నారు. చైనాపై బెదిరింపులను సాగనివ్వమని, తమపై ఎవరు వత్తిళ్లు తెచ్చినా.. వారికి సమాధానం చెబుతామని జీ జిన్‌పింగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడే ప్రయత్నం చేస్తే వారి తలలు రక్తం చిందేలా చేస్తామన్నారు. 140 కోట్ల మంది ప్రజల శక్తితో తయారైన గ్రేట్ వాల్ ఆఫ్ స్టీల్‌తో తుక్కుతుక్కు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. దేశ ప్రజలను మెచ్చుకున్న జిన్‌పింగ్.. వాళ్లు కొత్త ప్రపంచాన్ని సృష్టించినట్లు చెప్పారు. కానీ కమ్యూనిస్టు పార్టీ లేకుండా ఆ ప్రపంచాన్ని సృష్టించడం సాధ్యం అయ్యేది కాదన్నారు.

# అమెరికాలో పీవీ శతాబ్ది ఉత్సవాలు

అమెరికా, జులై 1:పీవీకి భారత రత్న ఇవ్వాలని పీవీ తనయ ఎమ్మెల్సీ వాణీదేవి, పీవీ శతాబ్ది ఉత్సవాల కమిటీ సమన్వయకర్త మహేష్ బిగాల అన్నారు. గత 8 సంవత్సరాలుగా యుఎస్ఎ నుంచి నిర్వహించబడుతున్న విదేశీ భారతీయుల కోసం ఒక ప్రసిద్ధ రేడియో ప్రోగ్రాం విరిజల్లుపై హలో తెలంగాణ రేడియో ప్రోగ్రాం 6/29/2021 న దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శతాబ్ది పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక ప్రదర్శనను తీసుకువచ్చింది. తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు విజయ్ చావ్వా, అతని బృందం నిర్వహిస్తున్న విదేశీ ఎక్స్‌క్లూజివ్ రేడియో షోలో ఈ వారం నిర్వాహకులు వాణీదేవి, మహేశ్ బిగాలను అథిలుగా ఆహ్వానించారు.

ఈ ఇంటరాక్టివ్ రేడియో షోలో ఎమ్మెల్సీ వాణీ దేవి ద్వారా పీవీ జీవిత విశేషాలను ఆసక్తికరంగా పాఠకులకు అందించారు. అలాగే వాణీదేవి కూడా తన బాల్యం, వంగర గ్రామంలో తన తండ్రితో ఉన్న విలువైన జ్ఞాపకాలను పంచుకున్నారు. వ్యక్తిత్వ వికాసానికి పీవీ నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆమెతో శ్రోతలు మాట్లాడి చాలా విషయాలు అడిగి తెలుసుకున్నారు.

మహేష్ బిగాల మాట్లాడుతూ.. ఎన్నారైల కోసం ప్రపంచ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహించామననారు. సంవత్సరం పొడవునా పీవీ శతజయంతి వేడుకలను జరిపించామన్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పీవీకి భారతరత్న అవార్డుతో గుర్తించే ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని ఆయన ప్రేక్షకులను అభ్యర్థించారు.

# దేశీ వ్యాక్సిన్లపై వారికి నమ్మకం లేదు : సుశీల్ మోదీ

న్యూఢిల్లీ, జులై 1: బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి కరోనా వ్యాక్సిన్ ఎందుకు తీసుకోలేదని బీజేపీ నేత సుశీల్ కుమార్ మోదీ ప్రశ్నించారు. తేజస్వి యాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్‌లు స్పుత్నిక్ వీ వ్యాక్సిన్లు తీసుకోవడం పట్ల సుశీల్ మోదీ ఆక్షేపించారు.

రష్యా వ్యాక్సిక్ స్పుత్నిక్ వీ భారత్‌కు వచ్చే వరకూ ఇద్దరు సోదరులూ వేచిచూశారని వారికి దేశీ వ్యాక్సిన్ పట్ల విశ్వాసం లేదని ఆరోపించారు. ఆర్జేడీ నేతలు గతంలోనూ కొవిషీల్డ్, కొవ్యాక్సిన్ సామర్థ్యాన్ని ప్రశ్నించారని అన్నారు.

లాలూ యాదవ్, రబ్రీ దేవి ఇంతవరకూ వ్యాక్సిన్ ఎందుకు తీసుకోలేదని ఆయన నిలదీశారు.

తేజస్వి యాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్‌లు తమ తల్లితండ్రులు వ్యాక్సిన్ వేసుకునేలా నచ్చచెప్పాలని సుశీల్ మోదీ హితవు పలికారు

. లాలూ ఇప్పటికే వ్యాక్సిన్ తీసుకుంటే ఆ విషయం ప్రజలకు తెలియపరచాలని ఇది ప్రజల్లో వ్యాక్సినేషన్ పట్ల స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు. తేజస్వి, తేజ్ ప్రతాప్ యాదవ్‌లు ప్రభుత్వ దవాఖానలో కొవిడ్ వ్యాక్సిన్ తీసుకుంటే బాగుండేదని పేర్కొన్నారు.

# పెరిగిన ఎంఎంటీఎస్ సర్వీసులు.. టైమింగ్స్ ఇవే!




హైదరాబాద్ , జులై 1:నగర వాసులకు తీపి కబురు. కరోనా కారణంగా నిలిచిపోయిన ఎంఎంటీఎస్ రైళ్ల సర్వీసులు క్రమంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కరోనా మహమ్మారి ఉధృతి తగ్గుతున్నది. ప్రజలు సాధారణ జీవనానికి అలవాటు పడుతున్నారు. ఈ క్రమంలో దక్షిణ మధ్యరైల్వే ఎంఎంటీఎస్ సర్వీసులను పెంచింది. ఇటీవల పది రైళ్లను అందుబాటులోకి తీసుకు రాగా.. గురువారం నుంచి మరో 45 సర్వీసులను నడుపనున్నట్లు ప్రకటించింది.

లింగంపల్లి నుంచి హైదరాబాద్, ఫలక్‌నుమా నుంచి లింగంపల్లి/ రామచంద్రాపురం మధ్య ఎంఎంటీస్ రైళ్లు పునరుద్ధరించింది. ఫలక్?నుమా- లింగంపల్లి- రామచంద్రాపురం మార్గంలో 13, లింగంపల్లి- రామచంద్రాపురం-ఫలక్‌నుమా రూట్‌లో 12, హైదరాబాద్- లింగపల్లి రూట్‌లో 10, లింగంపల్లి- హైదరాబాద్? మార్గంలో 10 చొప్పున సర్వీసులు నడుస్తాయని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. తెల్లవారుజామున 5.40కు తొలి సర్వీసు ప్రారంభం అవుతుంది. రాత్రి 10.45కి చివరి సర్వీసు ఉంటుంది. రాత్రి 11.30కి గమ్యస్థానాలకు చేరుకునేలా ఎంఎంటీఎస్ రైళ్లు నడవనున్నాయి.

కాగా, జంట నగరాల పరిధిలో లక్షలాది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఎంఎంటీఎస్ రైళ్లు గతేడాది కరోనా కారణంగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. అయితే, ప్రజల డిమాండ్ మేరకు ప్రస్తుతం మొదలైన పది సర్వీసులకు తోడు అదనంగా 45 సర్వీసులు నేటి నుంచి నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది.

# గ్రామాల్లో ప్రగతిని సాధించడమే పల్లె ప్రగతి లక్ష్యం



వరంగల్ రూరల్, జులై 1:: రాష్ట్రంలోని ప్రతి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ పల్లెప్రగతి కార్యక్రమం ప్రారంభించారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై గ్రామసభలో సమీక్షించారు. పారిశుధ్యం, పచ్చదనంతో పాటు ఆరోగ్య తెలంగాణ నిర్మించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పల్లెప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పల్లెప్రగతి, పట్టణప్రగతి కార్యక్రమాలతో గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెలుతుందన్నారు. అందులో భాగంగానే ప్రతి నెల గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంతో ఇప్పటికే గ్రామాల్లో గణనీయమైన అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రతి గ్రామంలో తప్పనిసరిగా వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

# తెరుచుకున్న బాబ్లీ ప్రాజెక్టు గేట్లు

హైదరాబాద్ , జులై 1:గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను గురువారం అధికారులు ఎత్తివేశారు. కేంద్ర జలసంఘం, తెలంగాణ, మహారాష్ట్రకు చెందిన అధికారులు కలిసి గేట్లు పైకి ఎత్తారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి ఏడాది జూలై ఒకటో తేదీ నుంచి అక్టోబర్ 28వ తేదీ వరకు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేస్తున్న విషయం తెలిసిందే. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లోని ఆయకట్టుకు సాగునీరు అందుతోంది. ఇప్పటికే ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు వరద వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 90.313 సామర్థ్యం కాగా.. ప్రస్తుతం 26 టీఎంసీలకుపైగా నీరు నిల్వ ఉంది. బాబ్లీ ప్రాజెక్టు గేట్లు తెరిచి ఉండడంతో ఎస్సారెస్పీలోకి మరింత నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# తెలంగాణలో కేసీఆర్ ఖేల్ ఖతం: బండి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ , జులై 1:తెలంగాణలో కేసీఆర్‌ను రాజకీయంగా కనుమరుగు చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. హుజురాబాద్‌లో అధికార టీఆర్ఎస్‌కు అభ్యర్థి దొరకటం లేదన్నారు. ఉప ఎన్నికల్లో ఈటలపై టీఆర్ఎస్ గెలవదన్నారు. హుజురాబాద్‌లో టీఆర్ఎస్ అభ్యర్థి ఎవరో సీఎం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇతర పార్టీల నేతలను టీఆర్ఎస్ కొనుగోలు చేస్తోందని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టే ఇబ్బందులను ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధంగా ఉ ందన్నారు. ఓటమి భయంతోనే తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడ్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ అరాచకత్వపు పాలనపై విసుగు చెందిన ఎంతో మంది నాయకులు పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని బండి తెలిపారు. ఎన్నికలు వస్తేనే.. ప్రభుత్వానికి హామీలు, అభివృద్ధి గుర్తొస్తాయని విమర్శించారు.

ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తారని, ఎన్నికలు అయ్యాక పత్తా లేకుండా పోతారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్?కు బీజేపీ భయం పట్టుకుందన్నారు. ఇప్పుడు ప్రగతిభవన్? దాటి బయటకు వస్తున్నారంటే దానికి కారణం బీజేపీనేనని చెప్పారు. హుజురాబాద్? ఎన్నికల్లో టీఆరెస్ ఓడిపోవటం ఖాయమన్నారు. డిపాజిట్లు గల్లంతు అవుతాయని ఇంటెలిజెన్స్? వర్గాలు చెబుతున్నాయని తెలిపారు. హుజురాబాద్? ప్రజలందరూ ఈటల రాజేందర్? లాంటి నాయకున్ని కష్టపడి ఎన్నుకున్నారు. ఇప్పుడు అలాంటి నాయకున్ని ఇబ్బంది పెడుతుంటే చూస్తూ ఊరుకోరని, సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. అరెస్టులు, బెదిరింపులతో హుజురాబాద్?లో ఓటమిని ముఖ్యమంత్రే ఒప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. ఎన్ని కోట్లు ఖర్చు చేసినా.. టీఆర్ఎస్‌కు డిపాజిట్లు గల్లంతు కావటం ఖాయం అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# పేదల కోసం వైఎస్ఆర్ బీమా.. 1.32 కోట్ల మందికి సాయం



అమరావతి, జులై 1:పేద కుటుంబాలను ఆదుకునేందుకు 'వైఎస్ఆర్ బీమా' పథకాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వర్చువల్‌గా ప్రారంభించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారందరికీ వర్తించే ఈ పథకం కింద కుటుంబ పోషకులు సహజ మరణం పొందినా, ప్రమాదవశాత్తు చనిపోయినా పరిహారం అందేలా వైఎస్సార్ బీమా పథకానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా అమలు చేస్తామని తెలిపారు. రూ. 750 కోట్లతో వైఎస్ఆర్ బీమా పథకం ప్రారంభించామని తెలిపారు. ఈ పథకం ద్వారా 1.32 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని జగన్ చెప్పారు. 18-50 ఏళ్ల వ్యక్తి సహజంగా మరణిస్తే రూ.లక్ష బీమా వస్తుందని, 18-70 ఏళ్ల వారు ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షల వరకు బీమా వస్తుందని అన్నారు. అంగవైకల్యానికి రూ.5లక్షల బీమా అందిస్తామన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా వైఎస్సార్ బీమా పథకం అమలు చేస్తుందని సీఎం జగన్ అన్నారు.

ఈ పథకం నుంచి 2020 ఏప్రిల్ నుంచి కేంద్రం తప్పుకుందని, పేదలకు మేలు చేయాలని మొత్తం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. బీమా చెల్లింపునకు అయ్యే పూర్తి ఖర్చు బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. 2021-22 ఏడాదికి 1.32కోట్ల పేద కుటుంబాలకు రూ.750 కోట్లతో బీమా కల్పిస్తామని తెలిపారు. ఇప్పటివరకు రెండేళ్లలో మొత్తం రూ.1,307 కోట్ల మేర బీమా రక్షణ అమలులో ఉందని తెలిపారు. బ్యాంకులతో సంబంధం లేకుండా వైఎస్ఆర్ బీమా అమలు చేస్తామని సీఎం వివరించారు.

కాగా, పేద కుటుంబాల్లో సంపాదించే వ్యక్తి మరణిస్తే.. ఆ కుటుంబం రోడ్డున పడకుండా బీమా అందనుంది. బీమా చెల్లింపునకు అయ్యే పూర్తి ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ.. పేద కుటుంబాలకు ఉచిత బీమా అందించనుంది. 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు గల వ్యక్తికి సహజ మరణం సంభవిస్తే.. ఆ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తారు. 18 నుంచి 70 ఏళ్ల మధ్య వయస్సు గల వ్యక్తి ప్రమాదంలో మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం పొందినా ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా వస్తుంది. బ్యాంకుల్లో ఎన్‌రోల్‌మెంట్‌లో జరుగుతున్న జాప్యం, అవరోధాలకు చెక్ పెడుతూ ఈ పథకం అమలు చేయనున్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా జులై 1 నుంచి వైఎస్ఆర్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తోంది.

# పట్టణాల్లో పచ్చదనాన్ని పెంపొందించాలి



వరంగల్ రూరల్, జులై 1:: పట్టణ ప్రగతితో పట్టణాల రూపురేఖలు మారిపోతాయని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేటలో పట్టణ ప్రగతి కార్యక్రమంపై అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. పట్టణ ప్రాంతాలు చాలా పరిశుభ్రంగా, చక్కని పారిశుధ్యం, పచ్చదనంతో రూపొందాలన్నారు. పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చేందుకు ప్రభుత్వం పట్టణ ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

పట్టణ పౌరులు ఉత్తమ సేవలను పొందడానికిగాను ప్రణాళికబద్ధమైన ప్రగతి జరగాలని అన్నారు.

పట్టణ ప్రగతిలో ప్రజలు చురగ్గా పాల్గొనాలని ఎమ్మెల్యే తెలిపారు. హరిత ఉద్యాన వనాల ఏర్పాటు చేయాలని చెప్పారు. సమీకృత మార్కెట్ వద్ద సరైన పద్ధతిలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# నిరంతర నిస్వార్థ సేవలందిస్తున్న వైద్యులకు ప్రణామాలు: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, జులై 1:జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులను దేవుడితో సమానంగా గౌరవించడమే మన సంస్కృతి అని అన్నారు. నిరంతర నిస్వార్థ సేవలు అందిస్తున్న వైద్యులకు ప్రణామాలు చేస్తున్నాని, వైద్యులు, వారి కుటుంబ సభ్యులపై కరోనా.. తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చిందని, అయినప్పటికీ చిత్తశుద్ధితో కర్తవ్యాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రవర్తనా నియమావళిని అనుసరించాలని సూచించారు. ఈ మేరకు వెంకయ్య ట్వీట్ చేశారు.

'జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు. వైద్యులను భగవంతుడితో సమానంగా గౌరవించమని భారతీయ సంస్కృతి చెబుతోంది. వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిరంతరాయంగా నిస్వార్థ సేవలు అందిస్తున్న వైద్యులందరికీ ఈ సందర్భంగా ప్రణామాలు అర్పిస్తున్నాను. కోవిడ్ మహమ్మారి వైద్యులు, వారి కుటుంబ సభ్యుల మీద తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చింది. అయినా వారు చిత్తశుద్ధితో తమ కర్తవ్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ, వైద్యులపై ఒత్తిడిని తగ్గించాలని ఆకాంక్షిస్తున్నాను' అని ట్విట్టర్‌లో పోస్టు చేశారు.

# డిజిటల్ ఇండియా'కు ఆరేళ్లు నిండిన నేపథ్యంలో వివిధ పథకాల లబ్ధిదారులతో సంభాషించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జులై 1:భారతదేశాన్ని డిజిటల్ సాధికారతగల సమాజంగా, విజ్ఞాన ఆర్థికవ్యవస్థగా పరివర్తనాత్మక మార్గంలో నడిపే దార్శనికతతో కూడిన కీలక కృషిలో భాగంగా 'డిజిటల్ ఇండియా'కు శ్రీకారం చుట్టి 2021 జూలై 1నాటికి ఆరేళ్లు పూర్తవుతున్నాయి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని 2015 జూలై 1న ప్రారంభించారు. అటుపైన నవభారత విజయగాథల్లో ఇదొక కీలక ఘట్టంగా ఆవిర్భవించింది. ఆ మేరకు అన్ని సేవలకూ మార్గం సుగమం కావడంతోపాటు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడం, పౌరులతో నిరంతర సంబంధాలు, ప్రజలకు సాధికారత వంటి లక్ష్యాల సాధన దిశగా ముందంజకు దోహదపడింది.

ప్రధానమంత్రికి ప్రీతిపాత్రమైన పథకాల్లో ఒకటిగా ఇది ఆరేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర ఎలక్ట్రానిక్స్-సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ (మీటీ) ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇందులో ప్రసంగించడంతోపాటు 'డిజిటల్ ఇండియా' భాగంగా అమలవుతున్న వివిధ పథకాల లబ్ధిదారులతోనూ సంభాషించనున్నారు. జూలై 1న నిర్వహించే ఈ కార్యక్రమం కేంద్ర ఎలక్ట్రానిక్స్-సమాచార సాంకేతిక; చట్టం-న్యాయం-సమాచార శాఖల మంత్రి శ్రీ రవిశంకర్ ప్రసాద్ ప్రారంభోపన్యాసంతో మొదలవుతుంది. అనంతరం 'డిజిటల్ ఇండియా' సాధించిన ప్రధాన విజయాలను వీడియో రూపంలో ప్రదర్శిస్తారు. అటుపైన డిజిటల్ ఇండియా కింద వివిధ పథకాలద్వారా ప్రయోజనం పొందిన లబ్ధిదారులతో ప్రధానమంత్రి మాటామంతీలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఎలక్ట్రానిక్స్-సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ అజయ్ సాహ్నీ వ్యాఖ్యతగా వ్యవహరిస్తారు.

ఈ వేడుక ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో- "దేశవ్యాప్తంగా డిజిటల్ ఇండియా కింద ప్రయోజనం పొందిన లబ్ధిదారులతో ప్రధానమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం ఎంతో సౌహార్ద సంభాషణగా, సమాచారాత్మకంగా సాగుతుంది. ప్రధానమంత్రి నుంచి మాకు అపూర్వ మార్గదర్శకత్వం, మద్దతు లభించడం మేమెంతో గర్వించాల్సిన సందర్భం. ఆయన క్రియాశీల నాయకత్వాన 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాలను ముందుతీసుకెళ్లేందుకు మేం సిద్ధంగా ఉన్నాం" అని డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌కు ఎండీ-సీఈవోగానూ, మంత్రిత్వశాఖలోని 'ఎన్ఈజీడీ' అధ్యక్షుడు-సీఈవోగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్న అభిషేక్ సింగ్ అన్నారు. లబ్ధిదారులతో మాటామంతీ పూర్తయ్యాక ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. డిజిటల్ ఇండియా కింద సాధించిన వివిధ విజయాలను, కొన్నేళ్లుగా ప్రజలను సంధానించడంలో చేరుకున్న మైలురాళ్లను గురించి ఆయన ఈ సందర్భంగా వివరిస్తారు. ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలోగల వివిధ పరిణామాలను, చేయాల్సిన కృషిని ఆయన రేఖామాత్రంగా వివరిస్తారు.

ఈ వేడుకల్లో భాగంగా అన్ని ప్రసంగాలు, లబ్ధిదారులతో మాటామంతీ వాస్తవిక సాదృశ మాధ్యమంలో ష్ట్రబిబిజూబ://జూఎతినిటతిజీలివఎఇజీబబి.నితిఇ.తిని ద్వారా నిర్వహించబడతాయి. ఆ మేరకు 2021 జూలై 1న ఉదయం 11:00 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం కానున్న ఈ అద్భుత కార్యక్రమానికి పౌరులందరూ ఆహ్వానితులే. అంతేకాకుండా సామాజిక మాధ్యమ వేదికలైన ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలోని 'డిజిటల్ ఇండియా' హ్యాండిళ్లద్వారా కూడా ఈ ప్రత్యక్ష ప్రసారం లభ్యమవుతుంది.

# బ్యాంకు ఖాతాదారులకు అలర్ట్.. జూలై 1 నుంచి కొత్త రూల్స్!

హైదరాబాద్ , జులై 1:మీకు బ్యాంకు ఖాతా ఉందా.. అయితే జాగ్రత్త పడాల్సిందే. జులై 1 నుంచి ఎన్నో మార్పులు రానున్నాయి. కొన్ని బ్యాంకులు తమ సర్వీస్ ఛార్జీలు పెంచగా.. మరికొన్ని ఐఎఫ్?ఎస్?సీ కోడ్?లే చెల్లవని చెప్పాయి. మరి ఏఏ బ్యాంకులు ఏం మార్పులు చేశాయో, కస్టమర్లు ఏం చేయాలో తెలుసుకోండి. బ్యాంకు ఖాతాదారులంతా అప్రమత్తం కావాల్సిన సమయం ఇది. జులై 1 నుంచి ఏటీఎంలో నగదు ఉపసంహరణ మొదలుకొని.. కొత్త ఐఎఫ్ఎస్ఎస్ కోడ్‌ల వరకు ఎన్నో మార్పులు రానున్నాయి.

జులై 1 నుంచి వచ్చే మార్పులివే..

దేశంలో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు ఎస్?బీఐ.. సేవింగ్స్? ఖాతాదారులకు షాక్? ఇచ్చింది. ఛార్జీలు పెంపు నగదు ఉపసంహరణ సేవల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలు మార్పులు చేసింది. తమ బ్యాంకు ఏటీఎంల నుంచి నాలుగు లావాదేవీలు మాత్రమే ఉచితంగా చేసుకునే వీలు కల్పించనుంది. ఆ పరిమితి దాటితే ఒక్కో ట్రాన్సాక్షన్‌కు రూ. 15 (జీఎస్టీ అదనం) వసూలు చేయనుంది. ఇక, చెక్ బుక్ వినియోగంపై పరిమితులు విధించింది. ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా 10 చెక్కులను మాత్రమే వాడాలని స్పష్టం చేసింది. ఇంకా కావాలాంటే.. అదనంగా ఛార్జీలు విధించనుంది. 10 చెక్స్- రూ.40+ జీఎస్టీ, 25 చెక్స్- రూ. 75+జీఎస్టీ సీనియర్ సిటిజన్లకు మాత్రం ఈ నిబంధన వర్తించదు.

సేవింగ్స్‌ఖాతాదారులకు పలు సర్వీస్ ఛార్జీలను యాక్సిస్ బ్యాంకు పెంచింది. ఇప్పటికే వీటిలో కొన్ని మే 1 నుంచి అమల్లోకి రాగా.. సవరించిన మరికొన్ని జులై 1 నుంచి అమలు కానున్నాయి. ఇందులో భాగంగా.. ఎస్ఎంఎస్ అలర్ట్‌కు కూడా డబ్బులు వసూలు చేయనుంది యాక్సిస్ బ్యాంక్. టెలికాం శాఖ ఆదేశాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఒక్క అలర్ట్‌కు రూ. 25 పైసల చొప్పున గరిష్ఠంగా నెలకు 25 రూపాయల వరకు ఛార్జీ చేయనున్నట్లు ప్రకటించింది. గతంలో ఇది నెలకు రూ. 5గా ఉండేది. ప్రమోషనల్ మెసేజ్‌లు, వన్‌టైం పాస్‌వర్డ్ ఓటీపీలకు ఎలాంటి ఛార్జీ చేయబోమని స్పష్టం చేసింది. సేవింగ్స్ అకౌంట్‌లో ఉండాల్సిన కనీస మొత్తాన్ని కూడా పెంచింది. దేశంలో మూడో అతిపెద్ద ప్రైవేటు బ్యాంకు అయిన యాక్సిస్ బ్యాంక్‌కు.. 20 కోట్లకుపైగా వినియోగదారులు ఉన్నారు. సిలిండర్ ధరల పెంపు.. ఎల్పీజీ సిలిండర్ల ధరలు.. ప్రతి నెలా మొదటి రోజే నిర్ణయిస్తారు. ఇంకా అధికారిక ప్రకటన లేనప్పటికీ.. జులై 1 నుంచి ఈ ధరలు పెరుగుతాయని తెలుస్తోంది. గత రెండేళ్లుగా పన్ను చెల్లింపులు చేయని వారికి.. టీడీఎస్ రేట్లు పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఇది జులై నుంచే అమల్లోకి రానుంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వీలినమైన ఆంధ్రా బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్ ఖాతాదారులు కొత్త చెక్ బుక్‌లు తీసుకోవాలని సూచించింది. పాతవి జులై 1 నుంచి చెల్లవని స్పష్టం చేసింది. ఆ ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌లు బంద్! సిండికేట్ బ్యాంక్ ఖాతాదారులంతా వెంటనే తమ ఐఎఫ్ఎస్‌సీ కోడ్, చెక్‌బుక్‌లు అప్‌డేట్ చేసుకోవాలని కెనరా బ్యాంక్ సూచించింది. సిండికేట్ బ్యాంక్ గత ఏడాది కెనరా బ్యాంక్?లో విలీనమైన కారణంగా.. పాత ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌లు, చెక్‌బుక్‌లు జులై 1 నుంచి చెల్లవని స్పష్టం చేసింది. ఈ విషయమై ఇప్పటికే సిండికేట్ బ్యాంక్ ఖాతాదారులందరికీ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారమిచ్చినట్లు వెల్లడించింది.

ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌లో మార్పు ఎందుకు?

బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 2019లో 10 ప్రభుత్వ రంగ బ్యాంకులను నాలుగింటిగా విలీనం చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మెగా విలీనం 2020 ఏప్రిల్ నుంచి అమలులోకి వచ్చింది. ఈ ప్లాన్‌లో భాగంగా సిండికేట్ బ్యాంక్ కెనరా బ్యాంక్‌లో విలీనమైంది. దీంతో సిండికేట్ బ్యాంక్ ఐఎఫ్ఎస్‌సీ కోడ్ స్థానంలో తమ బ్యాంక్ ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌ను వినియోగంలోకి తీసుకొస్తోంది కెనరా బ్యాంక్. ఇంకా కార్పొరేషన్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనమయ్యాయి.

# వెదజల్లే పద్ధతిలో వరి సాగుతో అధిక లాభాలు : మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట, జులై 1: వరి పంటను వెదజల్లే పద్ధతిలో పండిస్తే అధిక లాభాలు వస్తాయని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. గురువారం కొండపాక మండలం ముద్దాపూర్ గ్రామ శివారులోని యాట నర్సింలు రైతు సాగు క్షేత్రం వేదికగా పొలంలో స్వయంగా దిగి వెదజల్లే పద్ధతిలో వరి సాగుపై గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పొలం వద్దే రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వెదజల్లే పద్ధతిలో వరి పంట సాగు చేస్తే ఎకరానికి 2-3 బస్తాలు (1-2 క్వింటాళ్లు) దిగుబడి కూడా ఎక్కువ వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.

ఈ వరి ధాన్యం విత్తనాలను వెదజల్లే పద్ధతిలో పంటను సులభంగా నాటుకోవచ్చని సూచించారు.

నారు పోసే పని లేదు. నాటు పెట్టే పని లేదు. కూలీల కోసం గొడవ లేదు. కలుపు కూలీల ఇబ్బంది లేదు. నీటి వినియోగం 30- 35 శాతం తగ్గుతుంది. 10-15 రోజుల ముందు క్రాప్ వస్తుందన్నారు. మామూలు పద్ధతిలో అయితే ఎకరానికి 25 కిలోల విత్తనాలు కావాలి. ఈ వెదజల్లే పద్ధతి అయితే 8 కిలోల విత్తనపొడ్లు సరిపోతాయని మంత్రి పేర్కొన్నారు.

వడ్లు సల్లినంక ఎన్ని రోజులకైనా నీళు కట్టుకోవచ్చునని చెప్పారు. విత్తనపొడ్లు వెదజల్లినంక వర్షం పడే దాక కొన్నిరోజులు ఎదురు చూస్తే ఇంకా మంచిది. కాళేశ్వరం సహా అన్ని సాగు నీటి ప్రాజెక్టులు, సిద్దిపేట జిల్లాలో వరి సాగు చేసే రైతులందరూ ఈ వెదజల్లే పద్ధతిని అనుసరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేసే అంశంపై సిద్దిపేట జిల్లా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ అధికారులను మంత్రి ఆదేశిచారు.

# మహారాష్ట్రలో కురుక్షేత్ర యుద్ధం.. అభిమన్యుడిలా బీజేపీ: శివసేన

న్యూఢిల్లీ, జులై 1:మహారాష్ట్రలోని అధికార శిశసేనకు చెందిన పత్రిక ఆసక్తికర కథనాన్ని ప్రచురించింది. మహారాష్ట్ర కురుక్షేత్ర యుద్ధం మధ్యలో ఉందని, కరోనా, అవినీతి దర్యాప్తు వంటి వాటిని ఎదుర్కొంటోందని అధికార శివసేన పేర్కొంది. మహాభారత పురాణ గాథలోని సంఘటనలను ఉదహరిస్తూ తన పత్రిక సామ్నాలో ఎడిటోరియల్ వ్యాసాన్ని ప్రచురించింది. ఈ యుద్ధంలో బీజేపీ.. అభిమన్యుడిలా మారకూడదని హితవు పలికింది."రాష్ట్రం ఇప్పుడు కరోనాతో పోరాడుతోంది. దాంతో పాటే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, సీబీఐ నిరంకుశ చర్యలనూ ఎదుర్కొంటోంది. నిరంకుశవాదులపై పోరాడి మమతా బెనర్జీ గెలిచారు. మహారాష్ట్ర కూడా ఆమె దారిలోనే వెళ్లి వారితో పోరాడాల్సిన అవసరం ఉంది" అని వ్యాఖ్యానించింది. ఈ విషయాలన్నింటినీ ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే గత నెలలో జరిగిన భేటీలో చెప్పే ఉంటారని పేర్కొంది. మహాభారతంలో శ్రీకృష్ణుడు రథసారథిగా మారి కురుక్షేత్ర యుద్ధం మధ్యలోకి తీసుకెళ్లాడని, మధ్యలో ఉండే శత్రువులను ఎదుర్కొని అధర్మాన్ని ఓడించాడని ఉటంకించింది. మంగళవారం సాయంత్రం శరద్ పవార్, ఉద్ధవ్ థాకరేలు సమావేశమయ్యారని, కురుక్షేత్రంలో శ్రీకృష్ణుడు అనుసరించిన విధానాన్నే వారూ అనుసరించాలని సూచించింది.సమావేశం అయిపోయి వెళ్లిపోయేటప్పుడు శరద్ పవార్ మొహం వెలిగిపోయిందని, ఆయనలో సంతృప్తి కనిపించిందని పేర్కొంటూ శివసేన?ఎన్సీపీ?కాంగ్రెస్ పార్టీలతో కూడిన మహావికాస్ అఘాడీ ప్రభుత్వంలో లుకలుకలు ఏర్పడ్డాయన్న వాదనలను కొట్టిపారేసింది. ప్రస్తుతం సీఎం ఉద్ధవ్ కూడా మంచి విశ్వాసంతో ఉన్నారని, కాంగ్రెస్ నేతలు కూడా సౌకర్యవంతంగానే ఉన్నారని పేర్కొంది. దీంతో మహా వికాస్ అఘాడీ శ్రీకృష్ణుడి రథంలాగానే దూసుకుపోతోందని పేర్కొంది. యుద్ధంలో శత్రు వినాశనం తథ్యమని చెప్పింది. మహారాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుందన్న ఆశలతో బీజేపీ పండుగ చేసుకుంటోందని, కానీ, అది జరిగేది కాదని వ్యాసంలో శివసేన తేల్చి చెప్పింది.ఢిల్లీలో ప్రధాని మోదీతో ఉద్ధవ్ భేటీ కాగానే.. రాజ్ భవన్ లో మరోసారి రహస్య ప్రమాణాలు జరుగుతాయన్న పుకార్లు షికారు చేశాయని అసహనం వ్యక్తం చేసింది. ఎవరైనా అలా అనుకుంటే అది రాజకీయ పగటి కలే అవుతుందని పేర్కొంది. బీజేపీ వల్లే రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటైందని, బీజేపీ మొండి వైఖరితో ఉద్ధవ్‌ను ముందుకు నెట్టడం వల్లే ఆయన ఇప్పుడు ఈ స్థానంలో ఉన్నారని పేర్కొంది. ఈడీ, సీబీఐని వాడుకుని రాష్ట్రంలో రాజకీయ అస్థిరతకు బీజేపీ పన్నాగాలు పన్నుతోందని శివసేన ఆరోపించింది.కాగా, ముంబైలో బార్ల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేశారన్న ఆరోపణలపై మాజీ మంత్రి అనిల్ దేశ్ ముఖ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అనిల్ దేశ్‌ముఖ్‌ను లక్ష్యంగా చేసుకున్న ఈడీ దర్యాప్తు కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# జిల్లా వైద్యాధికారికి సన్మానించిన ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది



హైదరాబాద్ , జులై 1: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా గురువారం రోజున వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావును స్థానిక వైద్యాధికారి డాక్టర్ రేగులపాటి మహేష్ రావు తో పాటు ,వైద్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులుదీప్తి నవీన్, వెంకట్ సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ జయప్రకాశ్ నారాయణ ,గౌస్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం



రాజన్న సిరిసిల్ల, జులై 1: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది, ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా స్వామివారికి మూడు రోజుల నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు, ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన, నవగ్రహాల ప్రతిష్టాపన, నాగదేవత, హనుమాన్విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్,పిసిసి కార్యదర్శి ఆది శ్రీనివాస్, జడ్పీటీసీ నాగం కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, నాయకులు గణేష్ పులి సత్యం, సంగీతం శ్రీనివాస్ తదితరులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ఆలయంలో గత నాలుగు రోజుల నుండి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, ఈ ఉత్సవాలకు గ్రామస్తులు కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు,మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలకు నాయకులు బో ప్ప వెంకన్న, తీగల వెంకటేశ్వరరావు,జువ్వాడి రాజేశ్వరరావు దంపతులకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ జెపి రావు, గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు,

# పల్లెప్రగతి పనులను పరిశీలించిన మంత్రి వేముల



నిజామాబాద్, జులై 1: : పల్లె ప్రగతి కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తన స్వగ్రామం వేల్పూర్‌లో పర్యటించారు. పంచాయతీ పాలకవర్గాన్ని వెంటబెట్టుకుని గ్రామంలో కలియతిరిగారు. వేల్పూర్‌లో డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ పని తీరును అధికారులను ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పలు కాలనీల్లో తిరిగి ప్రజల సమస్యలు ఆలకించారు. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు.

# మహబూబాబాద్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం : మంత్రి సత్యవతి

మహబూబాబాద్, జులై 1:: మహబూబాబాద్ జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో ఇవాళ సమీకృత మార్కెట్‌కు మంత్రి సత్యవతి రాథోడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, కౌన్సిలర్ గోపీరత్నం, కలెక్టర్ వీపీ గౌతం, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ అగస్త్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. నేడు సమీకృత మార్కెట్‌కు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరైంది. జిల్లా కేంద్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాము. దీనికి ప్రజలు కూడా సహకరించాలన్నారు. రోడ్ల విస్తరణలో భాగంగా కొన్ని కూల్చివేతలు జరుగుతున్నాయి. ఇందులో ఎవరిని నొప్పించాలని, నష్ట పర్చాలనే ఉద్దేశ్యం లేదు. దయచేసి అందరూ అర్దం చేసుకోవాలని కోరుతున్నాను అని మంత్రి తెలిపారు.

# నిర్మల్ జిల్లాలో విషాదం.. ప్రేమజంట ఆత్మహత్య

నిర్మల్, జులై 1:జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామంలో విషాదం నెలకొంది. తమ ప్రేమ విషయం కుటుంబ సభ్యులకు తెలిస్తే పెద్దలు ఒప్పుకుంటారో లేదోనని భయపడ్డ ఓ ప్రేమజంట ఉరివేసుకుని మృతిచెందారు. పొన్కల్ గ్రామానికి చెందిన కోండ నిశిత(18) మామడ జూనియర్ కళాశాలలో ఇటీవల ఇంటర్ పూర్తిచేసింది. ఇదే గామానికి చెందిన సిలివేరి హరీశ్(21) నిర్మల్ జిల్లా కేందంలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్నాడు. వీరిది ఒకే కాలనీ కావడంతో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుందామని అనుకున్నారు. కానీ కులాలు వేరుకావడంతో పెద్దలకు తెలిస్తే ఒప్పుకోరని భావించారు. ఎలాగూ కలిసి జీవితాన్ని పంచుకోలేమని, కనీసం చావులోనైనా ఒకటవుదామని నిర్ణయించుకున్నారు. ఈ కమంలో నిశిత ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి హరీశ్ ఆమె ఇంటికి వెళ్లాడు. వారు అనుకున్న ప్రకారం ఇంటిలోని గదిలో ఇద్దరు ఒకే చీరకు ఉరేసుకున్నారు.

ప్రేమజంట ఆత్మహత్య చేసుకోవడానికి ముందు హరీశ్ తన వాట్సాప్ స్టేటస్‌లో తాము చనిపోతున్న సమాచారాన్ని ఉంచాడు. ఇది చూసిన స్నేహితులు, కుటుంబసభ్యులు ఫోన్ చేయగా స్విచాఫ్ వచ్చింది. కుటుంబసభ్యులు అనుమానంతో వెతుకగా.. నిశిత ఇంట్లో విగత జీవులుగా కనిపించారు. దీంతో ఇరువురి కుటుంబాల్లో రోదనలు మిన్నంటాయి.

# ఫ్లైయింగ్ సాసర్స్ గ్రహాంతర వాసులు ప్రయోగిస్తున్నారా ?

## (02 జూలై 'ప్రపంచ గుర్తించబడని ఎగిరే వస్తువుల దినం' సందర్భంగా)

అనేక సైన్స్ సంబంధ కాల్పనిక కథలు, సినిమాలు, నవలలు, టివి సీరియల్స్‌ను మనం బహు ఉత్సుకతతో చూస్తూనే ఉన్నాం. అంతరిక్షంలో మానవుడికి సంబంధం లేని గ్రహాంతర వాసులకు చెందిన 'ఫ్లైయింగ్ సాసర్స్ లేదా డిస్క్'లను చూశామని చెప్పుకునే వ్యక్తుల గూర్చి మనం విన్నాం, చదివాం. ఇలాంటి 'గుర్తించబడని ఎగిరే వస్తువులు లేదా అన్‌ఐడెంటిఫైడ్ ఫ్లైయింగ్ ఆబ్జెక్ట్స్, యుయఫ్‌ఓ' ఉనికి, ఆధారాలు, ఆకారాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా 02 జూలై రోజున 'వరల్డ్ అన్‌ఐడెంటిఫైడ్ ఫ్లైయింగ్ ఆబ్జెక్ట్స్ (యుయఫ్‌ఓ) డే'గా నిర్వహించుట జరుగుతుంది. భూమికి, మానవాళికి తెలియని గ్రహాంతర వాసులు ప్రయోగించిన అంతరిక్ష నౌకల ఉనికి గూర్చిన చర్చలు పలు మార్లు వింటున్నాం, చర్చించుకుంటున్నాం. యుయఫ్‌ఓల గూర్చి నిర్వివాదమైన సాక్ష్యాలు ఉన్నాయని ప్రజల్లో అవగాహన కల్పించడం జరగాలి. అమెరికాలో 24 జూన్ 1947న 'కెన్నెత్ ఆర్నాల్డ్' ఏయిర్ క్రాఫ్ట్‌లో ఆకాశంలో తిరుగుతున్నపుడు తొలిసారి 'యుయఫ్‌ఓ'లను చూశానని తెలియజేయడం జరిగింది. 1977 వరకు ప్రపంచవ్యాప్తంగా 15 మిలియన్ల జనులు యుయఫ్‌ఓలను చూసి ఉన్నారని కెన్నెత్ తెలియజేశారు. న్యూ మెక్సికో సమిపాన 02 జూలై 1947న 'రూజ్వెల్ యుయఫ్‌ఓ ఫ్లైయింగ్ డిస్క్ క్రాష్' జరిగిందని చరిత్ర చెబుతున్నది. ఇలాంటి ఫ్లైయింగ్ డిస్క్‌లను గ్రహాంతర వాసులు ప్రయోగించి ఉండవచ్చనే భావనను ప్రచారం చేశావారు కూడా ఉన్నారు.

ఏప్రిల్ 2020లో అమెరికన్ రక్షణశాఖ విడుదల చేసిన మానవ నిర్మితం కాని, భూమి ప్రమేయం లేని అంతరిక్షంలో ఎగిరే వస్తువుల గూర్చిన వీడియోల్లో కొంత ఆసక్తికర విషయాలు బయట పడ్డాయి. ప్రపంచ యుయఫ్‌ఓ దినం వేదికగా సమావేశాలు, టెలిస్కోప్‌తో అంతరిక్ష దర్శనం, సైన్స్ ఫిక్షన్ సినిమాలు, డాక్యుమెంటరీలు చూడడం, చర్చించడం జరగాలి. గ్రహాంతర యుయఫ్‌ఓల గూర్చిన చర్చలు వ్యోమగాముల దృష్టిని ఆకర్షించుట జరుగుతున్నది. యుయఫ్‌ఓలను ఇతర గ్రహాల్లో నివసిస్తున్న గ్రహాంతర వాసులు ప్రయోగించి ఉండవచ్చని కొందరు శాస్త్రజ్ఞులు కూడా అభిప్రాయ పడుతున్నారు. యుయఫ్‌ఓల ఉనికిని ఖచ్చితమైన ఆధారాలతో రుజువు చేసిన వారు లేరు. అవి ఉన్నాయనేది ఒక భావన మాత్రమే అనే వారు కూడా ఉన్నారు. ఏలియన్, ఈటి, మెన్ ఇన్ బ్లాక్, ది థింగ్ లాంటి సినిమాలను చూస్తే యుయఫ్‌ఓల గూర్చిన కొంత సమాచారం దొరుకుతుంది. ఇలాంటి గ్రహాంత ఎగిరే వస్తువులు లేదా ఫ్లైయింగ్ సాసర్స్ పట్ల ప్రజల్లో సాధికార అవగాహన కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలు మరియు శాస్త్రజ్ఞుల మీదనే ఉందని గుర్తుంచుకోవాలి. ఈ డిజిటల్ శాస్త్రసాంకేతిక యుగంలో యుయఫ్‌ఓల ఉనికి రుజువు కావాలని, గుడ్డిగా నమ్మడం మంచిది కాదని తెలుసుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఏపీలో త్వరలోనే ఆర్గానిక్ పాలసీ: కన్నబాబు

అమరావతి, జులై 1:రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయ పాలసీ తీసుకొచ్చేందుకు ఆర్గానిక్ ఫార్మింగ్ ఉన్నతాధికారుల కమిటీతో ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు సమావేశమైయ్యారు. వ్యవసాయ, ఉద్యానవన, ఫుడ్ ప్రోసెసింగ్, విత్తనాభివృద్ధి, జాతీయ సేంద్రియ విధానం సంస్థల ఉన్నతాధికారుల ఆర్గానిక్ పాలసీ ఆవశ్యకతపై మంత్రి కన్నబాబు సుదీర్ఘ చర్చ జరిపారు. రైతులకు రెట్టింపు ఆదాయం, నాణ్యమైన ఉత్పత్తులు, భూసారాభివృద్ధి, ప్రజారోగ్యం ప్రధాన లక్ష్యాలుగా సేంద్రియ వ్యవసాయ పాలసీ వుండాలని సీఎం జగన్ ఆదేశించారని మంత్రి కన్నబాబు అన్నారు. రైతాంగానికి మేలు చేసే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో రైతులకు రసాయనాలు, పురుగు మందుల వినియోగం తగ్గించేలా అవగాహనా పెంచాలని సూచించారు.

# గోల్కొండలో 'స్త్రీ కౌన్సెలింగ్ సెంటర్' ప్రారంభం




హైదరాబాద్, జులై 1:నగరంలో 'స్త్రీ కౌన్సెలింగ్ సెంటర్' ప్రారంభమైంది. హైదరాబాద్ పోలీసుల సహకారంతో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ గురువారం గోల్కొండ పోలీస్ స్టేషన్ వద్ద ఈ స్త్రీ కౌన్సెలింగ్ సెంటర్‌ను ప్రారంభించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అంజని కుమార్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్‌కు చెందిన దాదాపు 200 మంది వాలంటీర్లు మహిళల కౌన్సెలింగ్, న్యాయ అంశాల్లో శిక్షణ పొందినట్లు తెలిపారు. గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో మొదటగా దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు అనంతరం ఆసిఫ్‌నగర్ డివిజన్ వ్యాప్తంగా విస్తరించనున్నట్లు చెప్పారు. బాధల్లో ఉన్న మహిళలకు ఈ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహించి న్యాయపరంగా సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్(క్రైమ్స్ అండ్ ఎస్ఐటీ) శిఖా గోయల్, అడిషనల్ కమిషనర్ (లా అండ్ ఆర్డర్) డీఎస్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు షాక్.. పెరిగిన వంట గ్యాస్ ధరలు

హైదరాబాద్, జులై 1:చమురు కంపెనీలు గురువారం వంటగ్యాస్ ధరలను పెంచాయి. 12.2 కిలోల బరువున్న సబ్సిడీ సిలిండర్‌పై రూ.25.50 పెంచాయి. పెరిగిన ధరలు నేటి నుంచి అములులోకి వస్తాయని స్పష్టం చేశాయి. పెంచిన ధరతో దేశ రాజధానిలో సిలిండర్ ధర రూ.834.50కు చేరింది. మరో వైపు 19 కిలోల సిలిండర్‌పై సైతం రూ.76 పెరిగింది. దీంతో దేశ రాజధానిలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1550కు చేరువైంది. హైదరాబాద్‌లో వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.16 పెరిగింది. ప్రస్తుతం ధర రూ.861 ఉండగా.. పెంపుతో రూ.877.50కు చేరింది.

వాణిజ్య సిలిండర్‌పై రూ.84 పెరగ్గా.. రూ.1768కు పెరిగింది. లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పీజీ) లేదా కిచెన్ గ్యాస్ రేట్లు ఇవాళ సవరించాయి. ప్రతి ఐదురోజులకోసారి అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా చమురు కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సవరిస్తాయి. గత నెలలో వాణిజ్య సిలిండర్ల ధర రూ.122కు చమురు కంపెనీలు తగ్గించాయి. దీంతో 19 కిలో సిలిండర్ రూ.1473.50కు తగ్గింది. అయితే, సబ్సిడీ ఎల్‌పీజీ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఈ ఏడాది జనవరి నుంచి సబ్సిడీ సిలిండర్ల ధరలు దాదాపు ఐదుసార్లు పెరిగాయి. చివరి సారిగా మార్చిలో గ్యాస్ ధరలు పెరిగాయి.

# పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి : సీఎస్ సోమేశ్ కుమార్




రంగారెడ్డి, జులై 1: గ్రామాలు పచ్చదనంతో వెల్లివెరియాలని, పారిశుద్ధ్యం, అభివృద్ధిలో ముందంజలో నిలవాలనే ఉద్దేశంతోనే హరితహారం, పల్లెప్రగతి కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పేర్కొన్నారు. పల్లెప్రగతి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులందరూ పాల్గొని కష్టపడి పని చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. దీంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష నెరవేరుతుందన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామంలో నిర్వహించిన నాలుగవ విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో సీఎస్ సోమేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పల్లెలు, పట్టణాల అభివృద్ధి కోసం పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో పాటు పచ్చదనం కోసం హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమాలు పది రోజుల పాటు జరుగుతాయని ప్రజాప్రతి నిధులు, అధికారులు సమన్వయంతో కష్టపడి పనిచేస్తే గ్రామాలు శుభ్రంగా తయారవు తాయని సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని చెప్పారు.

పర్యవేక్షణ తప్పనిసరి

గ్రామాల్లో సర్పంచులు, కార్యదర్శులు ప్రతి రోజు ఉదయం పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసిన తర్వాత ఏవిధమైన వ్యాధులు ప్రబలడం లేదన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలు తగ్గాయన్నారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్లు సమకూర్చామని తెలిపారు.

డ్రై డే నిర్వహించాలి

గ్రామంలో నీరు నిలిచే ప్రదేశాలు లేకుండా చూడాలని, డ్రై డే ను నిర్వహించాలని సీఎస్ సూచించారు. దీని ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధులను దూరం చేయొచ్చన్నారు. గ్రామంలో నిర్మించిన వైకుంఠధామవాడుకలోకి తీసుకురావాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు సత్వరం విడుదల చేస్తున్నామన్నారు. గ్రామస్థుల కోరిక మేరకు సీసీ రోడ్డను మంజూరు చేసి, త్వరితగతిన పని పూర్తి చేయాలని సీఎస్ సోమేశ్ కుమార్ ఆదేశించారు.

# మంత్రి కేటీఆర్‌ను కలిసి గోల్డ్‌మన్ సాచ్స్ కంపెనీ ప్రతినిధులు

హైదరాబాద్, జులై 1: ప్రగతి భవన్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను గోల్డ్‌మన్ సాచ్స్ కంపెనీ ప్రతినిధులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన గోల్డ్‌మన్ సాచ్స్ కంపెనీ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా కేటీఆర్‌ను కంపెనీ ఇండియా హెడ్ గుంజన్ సంతాని, సీఈవో రవి కృష్ణన్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, టీఎస్ఐఐసీఎల్ లిమిటెడ్ ఎండీ నరసింహా రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. గోల్డ్‌మన్ సాచ్స్ కంపెనీ రాబోయే మూడేండ్లలో 2500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది.

# మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రముఖ డాక్టర్ ఆనంద రెడ్డికి సన్మానం

రాజన్న సిరిసిల్ల, జులై 1: (నేటినిజం ప్రతినిధి): జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వేములవాడ ప్రముఖ డాక్టర్ ఆనందరెడ్డి కి మై వేములవాడ అడ్రస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం చేసి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ కరోనా ఇబ్బందుల్లో డాక్టర్ సేవలు మరువలేనివని వారి సేవలను గుర్తుంచుకోవడం ధర్మం అని అన్నారు వైద్యుల నిరంతర కృషి వల్ల కరోనా నిర్మూలనే కాకుండా ఎన్నో రకాల అనారోగ్యాల నుండి కూడా వారి వైద్య సేవలు ఉపయోగపడుతుందని అన్నారు వారి సేవలు మరువలేనివి అని ,వైద్యుల సేవా చాలా గొప్పది, కనిపించే దేవుళ్ళు వైద్యులు అని అన్నారు,కరోనా మహమ్మారి బారి నుండి దేశాన్ని కాపాడడానికి,ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడం కోసం వైద్యులు చేసిన కృషి గణనీయమైనది. ఎంతో మంది వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి గత ఏడాది నుంచి అవిశ్రాంతంగా వైద్యసేవలు కొనసాగిస్తున్నారు,కరోనా మహమ్మారిపై దేశం సాగించిన పోరాటంలో ముందు వరుసలో నిలబడి పోరాడిన వైద్యులందరికి సెల్యూట్ చేస్తూ, వైద్యులందరిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు.ట్రస్టు సభ్యులు నిస్వార్థంగా చేస్తున్న అన్నదానం కార్యక్రమానికి ఇతర సేవలకు గాను డాక్టర్ ఆనందరెడ్డి ఐదు వేల రూపాయల ఆర్థికసాయం ట్రస్టు సభ్యులకు అందజేసి తన దానగుణాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ గొంగళ్ల రవికుమార్,ఒడ్నాల వేణు తాళ్ల పెల్లి ప్రశాంత్,నాగుల చంద్రశేఖర్ పాల్గొన్నారు .




# పట్టణ, పల్లె ప్రగతి నిరంతర ప్రక్రియ




మహబూబ్ నగర్, జులై 1: పట్టణ, పల్లె ప్రగతి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పాలకొండలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే హరితహారం కార్యక్రమంలో భాగంగా రహదారికి ఇరువైపులా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మున్సిపల్ వార్డులు, గ్రామాల్లో ఎక్కడ చెత్త ఉండకూడదని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.

చెత్తాచెదారం తీసివేయాలని, ప్రతి ఇంటి ముందు 6 మొక్కలు నాటాలని కోరారు. ఊరంతటినీ శుభ్రంగా ఉంచాలని, వార్డు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు.

గతంలో పాలకొండ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. రూ. 14 లక్షల రూపాయలతో పాలకొండ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామంలో మురికి కాలువ సమస్యను రేపటిలోగా పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా రహదారికి ఆవలివైపున ఉన్న 15 ఇండ్లకు తాగునీరు లేదని తెలుసుకున్న మంత్రి తక్షణమే రాత్రి లోగా తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు సమస్యను పరిష్కరిస్తామని, గ్రామంలోని అన్ని కులాల వారికి ఉపయోగపడేలా శ్మశాన వాటిక నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పెన్షన్ రాని వారి జాబితాను రూపొందించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ కౌన్సిలర్ నరేందర్, ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీరామమూర్తి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, తదితరులు ఉన్నారు.

# సనత్‌నగర్‌లో 180 డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రారంభం

హైదరాబాద్, జులై 1: నగరంలోని సనత్ నగర్ జీవై రెడ్డి కంపౌండ్ వద్ద నూతనంగా నిర్మించిన 180 డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ కలిసి ప్రారంభించారు. లబ్దిదారుల చేత మంత్రులు గృహ ప్రవేశాలు చేయించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ఇండ్లు కట్టించి ఇస్తున్నారు. ఆడ బిడ్డల పెళ్లిళ్లు కూడా చేయిస్తున్నారు అని పేర్కొన్నారు. మంచి నీటి బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఇంటి పన్ను ఏడాదికి రూ. 100 చెల్లిస్తే చాలు అని చెప్పారు. బస్తీ వాసులంతా ఏకతాటిపై నిలిచి కాలనీని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిరుపేద వర్గాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి తలసాని స్పష్టం చేశారు.

గతంలో పూర్తిగా బస్తీలుగా ఉన్న గాంధీనగర్, సాయిరాం నగర్‌లలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడంతో ఇక్కడి స్థానికులు ఉన్నత ప్రమాణాలతో కలిగిన గృహాల్లో నివసించనున్నారు. కాగా 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ డబుల్ బెడ్‌రూం ఇండ్లలో ఒక లివింగ్ రూం, రెండు బెడ్‌రూంలు, ఒక కిచెన్ రూమ్, రెండు టాయిలెట్లు, మూడు లిఫ్టులు, ఆరు షాపులు ఉన్నాయి. ఒక్కొక్కటి రూ.8.65లక్షల వ్యయంతో నిర్మించిన ఈ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు ఉచితంగా కేటాయించనున్నారు.

# జిల్లాలో మెడికల్ కాలేజ్ మంజూరు చేయాలి

రాజన్న సిరిసిల్ల, జులై 1: (నేటినిజం ప్రతినిధి): అఖిలపక్షం నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కాలేజి మంజూరు చేయాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో గురువారం వేములవాడ పట్టణంలోని రేగుల మల్లికార్జున ఫంక్షనల్ గాంధీనగర్లో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు బొజ్జ కనకయ్య ,సాగరం వెంకటస్వామి , రేగుల సంతోష్ బాబు, , చిలుక రమేష్ ,పులి రాంబాబు గౌడ్ మాట్లాడుతూ జిల్లాకు మెడికల్ కాలేజ్ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . జిల్లాలో నర్సింగ్ కాలేజ్ ఇచ్చామని కుంటిసాకులు చెబుతూ మిడికల్ కాలేజ్ ఇవ్వక పోవడం దారుణమని అన్నారు.ఒకవైపు వేములవాడ ప్రాంతానికి భక్తులు దూర ప్రాంతాలనుండి వస్తుంటారని అలాగే సిరిసిల్ల పట్టణంలో నిరుపేద చేనేత కార్మికులు ఉంటారని మెడికల్ కాలేజ్ వస్తే అన్ని రకాల అయినటువంటి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. జిల్లాలో వేములవాడ దక్షిణ కాశీగా పేరు గాచడం మూలంగా భక్తులు వస్తుంటారని సిరిసిల్లలో చేనేత కార్మికులు ఉంటారని మెడికల్ కాలేజ్ ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వకుళాభరణం శ్రీనివాస్ బుస్సా వేణు,పురుషోత్తం ,అశోక్,కనికరపు రాకేశ్ తదితరులు ఉన్నారు .




# నేషనల్ డాక్టర్స్ డే.. మొక్కలు నాటిన వైద్యులు

హైదరాబాద్, జులై 1: నేషనల్ డాక్టర్స్ డేను పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు, వైద్య నిపుణులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ఉదయం 7 గంటలకు ఫిల్మ్ నగర్‌లోని సాయిబాబా దేవాలయం దగ్గరలోని చిల్డ్రన్ పార్క్‌లో వైద్యులు, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్‌తో కలిసి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ జి. శ్రీనివాస రావు, సీఎం ఓఎస్టీ గంగాధర్, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారావు, ఉస్మానియా సూపరింటెండెంట్ నాగేందర్, నిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ మనోహర్, అలిమేలు (నీలోఫర్ ఆస్పత్రి), పద్మజా (నిమ్స్ ఆస్పత్రి), ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఎఐన్యు ఆస్పత్రులు, అపోలో, కాంటినెంటల్, కిమ్స్, మెడికవర్, రెయిన్ బో, సన్ షైన్, విరించి, యశోదా దవాఖానలకు చెందిన పలువురు వైద్య నిపుణులు పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్స్ డే రోజు 60 మంది ప్రముఖ వైద్యులు ఒకే వేదిక వద్దకు వచ్చి మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమం గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. ఎందరికో ఇది స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం విధిగా భావించాలని, భావి భారత పౌరులకు గ్రీన్ ఇండియాను అందించడం మన బాధ్యత అన్నారు. కరోనా కష్ట కాలంలో ఆక్సిజన్ విలువ మనం తెలుసుకున్నాము. ప్రకృతిని మనం కాపాడుకోవడం ఎంతో అవసరం అని చెప్పారు.

డీఎంఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. పచ్చదనం తగ్గటం వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని, మొక్కలు పెంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎంపీ సంతోష్ కుమార్ గొప్ప కార్యక్రమం ప్రారంభించి, చిత్తశుద్ధితో కొనసాగించడం గొప్ప విషయం అన్నారు.

డీహెచ్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. గొప్ప కార్యక్రమం ప్రారంభించిన ఎంపీ సంతోష్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. శుభకార్యం ఏదైనా ఒక మొక్క నాటాలన్నారు.

సీఎం ఓఎస్డీ గంగాధర్ మాట్లాడుతూ.. కరోనా సమయంలో ఆక్సిజన్ విలువ ప్రతి ఒక్కరికీ తెలిసిందని, ప్రపంచంలో ఆక్సిజన్ పెరిగేలా మొక్కలు నాటి కృషి చేయాలన్నారు.

యశోద ఎండీలు జి సురేందర్ రావు, ఎంవీ రావు మాట్లాడుతూ.. మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం అన్నారు. సంతోష్ కుమార్ గొప్ప దేశ సేవ చేస్తున్నారన్నారు. ఏఐజి ఎండి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, ప్రకృతి రుణం తీర్చుకోవాలన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రపంచానికి ఆదర్శం అన్నారు. స్టార్ హాస్పిటల్ ఎండి ఎం గోపీచంద్ మాట్లాడుతూ.. డాక్టర్స్ డే రోజు గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కిమ్స్ ఎండి భాస్కర్ రావు, రెయిన్‌బో ఎండీలు రమేష్ కంచర్ల, దినేష్ కంచర్ల, సన్ షైన్ ఎండి గురువా రెడ్డి, ప్రముఖ వైద్యులు సంజయ్ కల్వకుంట్ల, గోపాల్, ప్రీతి కే శుక్ల, శాస్త్రి, ఉమేష్, రితా, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన వైసీపీ మాజీ అధ్యక్షుడు

హైదరాబాద్, జులై 1:వైఎస్ఆర్సీపీ తెలంగాణ మాజీ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్ బీజేపీలో చేరారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో తన అనుచరులతో కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. గట్టు శ్రీకాంత్ రెడ్డి బీజేపీలో చేరడం సంతోషకరమైన విషయమని బండి సంజయ్ అన్నారు. టీఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన ఎందరో నాయకులు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించే నేతలంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరముందని బండి పిలుపునిచ్చారు.

కాగా, ఇటీవల వరకు తెలంగాణ వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న గట్టు శ్రీకాంత్ రెడ్డి ఏప్రిల్ 3న వైసీపీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ సమయంలో తాను జాతీయ పార్టీలో చేరి.. 2023 ఎన్నికలలో హుజుర్‌నగర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీచేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.

# వైద్యుల ఋణం తీర్చిన తీరేది కాదు ! ప్రాణాలను రక్షించే వైద్యులు దేవదూతలు !!

## -మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రముఖ డాక్టర్ ఆనంద రెడ్డికి సన్మానం

రాజన్న సిరిసిల్ల, జులై 1: (నేటినిజం ప్రతినిధి): జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వేములవాడ ప్రముఖ డాక్టర్ ఆనందరెడ్డి కి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం చేసి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ కరోనా ఇబ్బందుల్లో డాక్టర్ సేవలు మరువలేనివని వారి సేవలను గుర్తుంచుకోవడం ధర్మం అని అన్నారు వైద్యుల నిరంతర కృషి వల్ల కరోనా నిర్మూలనే కాకుండా ఎన్నో రకాల అనారోగ్యాల నుండి కూడా వారి వైద్య సేవలు ఉపయోగపడుతుందని అన్నారు వారి సేవలు మరువలేనివి అని ,వైద్యుల సేవా చాలా గొప్పది, కనిపించే దేవుళ్ళు వైద్యులు అని అన్నారు,కరోనా మహమ్మారి బారి నుండి దేశాన్ని కాపాడడానికి,ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడం కోసం వైద్యులు చేసిన కృషి గణనీయమైనది. ఎంతో మంది వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి గత ఏడాది నుంచి అవిశ్రాంతంగా వైద్యసేవలు కొనసాగిస్తున్నారు,కరోనా మహమ్మారిపై దేశం సాగించిన పోరాటంలో ముందు వరుసలో నిలబడి పోరాడిన వైద్యులందరికి సెల్యూట్ చేస్తూ, వైద్యులందరిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు.ట్రస్టు సభ్యులు నిస్వార్థంగా చేస్తున్న అన్నదానం కార్యక్రమానికి ఇతర సేవలకు గాను డాక్టర్ ఆనందరెడ్డి ఐదు వేల రూపాయల ఆర్థికసాయం ట్రస్టు సభ్యులకు అందజేసి తన దానగుణాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ గొంగళ్ల రవికుమార్,ఒడ్నాల వేణు తాళ్ల పెల్లి ప్రశాంత్,నాగుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# భీంపూర్‌లో ఉద్యమంలా హరితహారం

ఆదిలాబాద్, జులై 1: జిల్లాలోని నార్నూర్ మండలం భీంపూర్ గ్రామంలో గురువారం పల్లె ప్రగతి, హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, డీసీసీబీ చైర్మన్ నాందేవ్ హాజరయ్యారు. హరిత హారం కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని వారు సూచించారు. హరిత హారంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. మొక్కలు నాటి భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.